

# నరసింహావతారంలో అభయమిచ్చిన భద్రాద్రి రామయ్య

-నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలు

-నేడు వామనావతారంలో స్వామి వారి దర్శనం

8వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 04, జనవరి 2025 16 పేజీలు



# ఏజెన్సీలో.. కార్పొరేట్ మిన్నాగులు

## గవర్నర్ దత్తత గ్రామాలు కబ్జా

- రూ.70కోట్ల ప్రభుత్వ నిధులతో వ్యక్తిగత ప్రయోజనాలు
- లీజు పేరిట పోడు భూములు హాంఫట్
- దీర్ఘకాలిక పంటలతో పెత్తందార్ల తిష్ఠ
- శ్రీమంతుల చెరలో గిరిజన ప్రయోజనాలు
- అటవీహక్కుల చట్టాన్ని వెక్కిరిస్తున్న పెట్టుబడిదారు
- విచ్చలవిడిగా బోరు బావుల తవ్వకాలు
- "సమత" తీర్పులో సుప్రీం ఆదేశాలు బుట్టదాఖలు

2వ పేజీలో...

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** అసలు మన సమాజంలోని కొన్న బలహీన వర్గాల ఆలోచనలు మారవా ? దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిపోతున్నా.,ఆర్థిక-సామాజిక రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోతున్న అభాగ్య కుటుంబాలను ఎంత పైకితేవాలని "రాజ్యాంగం" తాపత్రయ పడుతున్నా., అన్నికాలాల్లోనూ పెట్టుబడిదారులు పెత్తందార్లు., వీళ్ళది మాత్రమే పైచేయిగా ఉండడం నిజంగా బాధాకరం. అడవుల్లోని కమతాలకు ఏళ్లతరబడి రెవెన్యూ హక్కులు లేనందున గిరిజన గిరిజనేతర రైతులు అవస్థలు పడుతున్నారనే కారణంగా "జాతీయ అటవీహక్కుల చట్టం-2006" ని మన దేశం ఆదివాసీలకు ఒక వరంగా అందిస్తే., తదనుగుణంగా అర్హులైన వేలాది కుటుంబాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసి, బోర్లు-మోటార్లు-వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు-ఇతర సమస్త మౌలిక సదుపాయాల కల్పనకు కోటాను కోట్ల నిధులను ప్రభుత్వాలే సమకూరుస్తుంటే.,ఇంక ఇంతకన్నా ఎవరైనా ఏం చేస్తారు. ఇన్ని వసతులు చేతుల్లో పెట్టాక కూడా..ఏజన్సీలోని సారవంతమైన భూముల్ని "కార్పొరేట్ మిన్నాగులు కాజేస్తుంటే" ఇందుకు గిరిజన లబ్ధిదారులే మద్దతిస్తుంటే ఎవరు మాత్రం ఏం చేయగలరు.

కాకపోతే బాధ్యతగల పౌరులుగా ఇంతటి ప్రాధాన్యతగల అంశాన్ని చర్చకు తేవడం కూడా అవసరమనే ఆలోచనతో ఈ వ్యాసాన్ని అందించడం జరుగుతున్నది. అశ్వారావుపేట నియోజకవర్గంలోని అత్యధిక ఏజన్సీ పోడు భూముల్ని బయటినుంచి వచ్చిన పెట్టుబడి దారులు వందలాది ఎకరాలను లీజు పేరిట చేజిక్కించుకున్నారు. ఇందులో ప్రధానంగా ఇప్పుడు ప్రస్తావిస్తున్నది దమ్మపేట మండలంలోని "పూచిగ్గుంట"



- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2వ పేజీలో...

# దశాబ్దాల సమస్యకు త్వరలో.. శాశ్వత పరిష్కారం

**ఖమ్మం బ్యూరో జనవరి 3, ప్రభాతవార్త**

దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్దితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.



2వ పేజీలో...

# మహిళా విద్యతో సమాజంలో.. గొప్ప మార్పు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చదువు అనే ఆయుధంతో విద్యార్థులు అన్ని రంగాలలో పురోగతి
- మహిళాలకు అక్షరజ్ఞానం అందించిన మహా నీయురాలు సావిత్రి బాయి పూలే : కలెక్టర్

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 3, ప్రభాతవార్త:**

మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలని, చదువనే ఆయుధంతో ఉన్నతంగా ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. శుక్రవారం ఖమ్మం స్థానిక మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల నందు సావిత్రిబాయి ఫూలే జయంతి పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్, మేయర్ లు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి

# ఏజన్సీలో కార్పొరేట్ మిన్నాగులు

(మొదటి పేజీ తరువాయి..)

గిరిజన గ్రామం. ఇది నాగరిక సమాజానికి నేటికీ దూరం. అక్కడికి రహదారిని నిర్మించ డానికి ప్రభుత్వం రూ.25కోట్లు మంజూరు ఇచ్చినా అటవీశాఖ అనుమతి లేక ఆగిపోయింది. దీనిగురించి ప్రధానంగా చెప్పాలంటే పూచిగ్గుంట ని ఆమధ్య మాజీ గవర్నర్ తమిళసై ప్రత్యేకంగా సందర్శించి, దత్తత తీసుకున్నారు. దీంతో ఈ కొండల్లోని కుగ్రామం బాహ్యప్రపంచానికి తెలిసింది. ఇదే ప్రాంతంలో వందలాది ఎకరాల బంగారు భూముల్ని ఇక్కడి గిరిజనులకు పోడు పట్టాలుగా పంచితే.,ఆ ప్రయోజనాలను వీళ్ళు అనుభవించకుండా ఆంధ్రా ప్రాంతం నుంచి వలసవచ్చిన శ్రీమంతుల ముఠాలకు లీజుకిచ్చేశారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల కోసం గిరిజన లబ్దిదారులకు మంజూరు చేసిన దాదాపు రూ.70 కోట్ల నిధులను ఈ మాఫియా తమ సొంతం చేసుకుంటున్నది. గిరిజనులకు మిగిలేది పరిమిత ప్రయోజనాలే తప్ప దీంతో వీళ్ళ కుటుంబాలు ఆర్థికంగా-సామాజికంగా పైకివచ్చే పరిస్థితి ఉందని చెప్పడానికి అందుకో పిహెచ్‌డి అవసరం లేదు.

**బోరు బావుల నిర్మాణానికి అటవీశాఖ అనుమతి**

దేశంలోని 9 రాష్ట్రాల్లో ఉన్న 80మిలియన్ గిరిజన కుటుంబాల్లో ఎంతమందైతే జాతీయ అటవీహక్కుల చట్టం-2006 కింద పోడు పట్టాలు పొందారో వాళ్ళందరూ ఆయా భూముల్లో వ్యవసాయ బోరుబావులు తవ్వుకోవచ్చని కేంద్రం అనుమతినిచ్చింది. యునియన్‌మినిస్ట్రీ ఫర్ ట్రైబర్ వెల్ఫేర్ మంత్రిత్వశాఖ వారి "ఎఫ్ ఎన్ ఓ23 01/18/2018-ఎఫ్ ఆర్ ఎ 7/12/2018" ద్వారా ఈ స్పష్టత ఇచ్చారు. దీంతోపాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, మోటార్ల కొనుగోళ్ళు ఇతరత్రా పెట్టుబడులకు ఈ ఒక్క పూచిగ్గుంట పరిసరాల్లోనే రూ.70కోట్ల ప్రభుత్వ నిధులు వచ్చిపడ్డాయి. దీంతో గిరిజన లబ్దిదారులు ఇంచక్కా తమ వ్యవసాయాన్ని సాగించుకుని ఆర్థికంగా బలపడవచ్చు. కానీ ఈ సారవంతమైన భూములపై పెట్టుబడిదారుల ముఠాలు కన్నేశాయి. తేనెటీగలు ముసిరిన విధంగా ఎక్కడెక్కడినుంచో వలసవచ్చి, గిరిజనులనుంచి లీజు పేరుతో చేజిక్కించుకు న్నారు. 18ఏళ్ళపాటు పామాయిల్ తోటలు పెంచడం, పట్టాదారుకు నామమాత్రపు కవులు డబ్బు దక్కుతుంది. ఆ 20 ఏళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ? ఎవరైతే కవులుదారులున్నారో వాళ్లకే ఆయా బూములమీద సర్వహక్కులు రావని గ్యారంటీ ఏముంది ? అలా జరగదనుకోండి ఏమో జరిగితే అప్పుడు ఈ పేద గిరిజనుల పరిస్థితి ఏంటి ?



**"సమత" తీర్పులో సుప్రీం కోర్టు తీర్పు బుట్టదాఖలు**

"సమత వర్సెస్ స్టేటాఫ్ ఎపి" కేసులో సుప్రీంకోర్టు 1997 లో ఇచ్చిన తీర్పు నిజంగా ఈదేశంలోని ఆదివాసీల సమస్త ప్రయోజనాలను కాపాడేదే. ఎలాంటి ఏజన్సీ వివాదాలు తలెత్తినా ఈ జడ్జిమెంట్‌ని బెంచ్‌మార్క్‌గా పరిగణిస్తారు. ఇది ఏమిటంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశాఖజిల్లా పాడేరు ఏజన్సీలో మైనింగ్ కోసం నాటి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు నిధినిక్షేపాలను ధారాదత్తం చేసేందుకు ప్రయత్నించిన సందర్భంలో "సమత" అనే స్వచ్ఛంద సంస్థ ఆ ప్రయత్నాలను అడ్డుకునేందుకు విశ్రమించని పోరుసల్పి విజయం సాధించింది. గౌరవ జస్టిస్ కె.రామస్వామి, ఎస్.సాగీర్‌అహ్మద్, జిబి పట్నాయక్‌ల త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పు ప్రధానంగా ఏజన్సీలో పెట్టుబడిదారీ వ్యవస్థని నియంత్రిస్తుంది. రాజ్యాంగంలోని 4 షెడ్యూల్‌కి అనుగుణంగా ఏజన్సీలో గిరిజనేతరుల లీజుని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరాదంటూ దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక మార్గదర్శకాలు ఇచ్చింది.

**తీర్పు తదనంతర పర్యవసానాలు**

ఈ తీర్పు నేపథ్యంలో ఏజన్సీలో కార్పొరేట్ల ఆటలు కట్టుబడ్డాయి. దీన్నుంచి ఎలా బయటపడాలా అని ప్రభుత్వాలు-ఆప్రభుత్వాలకు తాబేదార్లుగా ఉన్న వాళ్ళంతా కుతకుతలాడిపోయారు. తీర్పు తదనంతర పర్యవసానాల పరంపర ఇలా సాగింది. 1) 06.03.2000 తేదీన "సమత" కేసులోని సుప్రీంకోర్టు ఆర్డర్‌ని "సవరించాలని" కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదే న్యాయస్థానానికి పెట్టుకున్న అభ్యర్థన (రివిజన్) తిరస్కరించబడింది. 2) మే నెల2000 సంవత్సరంలో ఎల్‌టిఆర్‌యాక్ట్-1959 పై సమీక్షకు ఏపి ప్రభుత్వం ట్రైబల్ ఎడ్వయిజరీ కౌన్సిల్ వేసింది. 3) 10.07.2000 న రిఫరెన్స్ నెంబర్:16/48/97-ఎంఏఐ పై "యూనియన్ మినిస్ట్రీఆఫ్ మైన్స్ డ్రాఫ్ట్ అండ్‌సర్క్యులేషన్ ఎ సీక్రెట్‌నోట్" కమిటీ ఆఫ్ సెక్రటరీలకు పంపింది. సమత తీర్పు నేపథ్యంలో 4వషెడ్యూల్ అంశాల సవరణకు ఉద్దేశించిన రహస్య ప్రయత్నమిది. 4) ఆగష్టు-2000 నెలలో ఏజన్సీలో కార్పొరేట్ మైనింగ్ నేపథ్య ప్రయత్నాలను ఉపసంహరించుకుంటున్నట్లు ఏపి ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. 5) 21.09.2000 తేదీన ప్రముఖ జర్నలిస్ట్ మనోజ్‌మిత్తల్ ఈ కేంద్రప్రభుత్వ రహస్యనోట్‌ని తన పత్రికలో రాసి బయటపెట్టారు. 6) 15.03.2001 న రాజ్యసభలో ఆనాడు అర్జున్‌సింగ్ అడిగిన ప్రశ్నకు నాటి ప్రధాని జవాబిస్తూ "4 వ షెడ్యూల్ సవరణ ఉద్దేశ్యం తమకు లేదని" స్పష్టం చేశారు. 7) 11.05.2001న "సమత" తీర్పుని సమీక్షిస్తున్నామని నాటి కేంద్ర మంత్రి అరుణ్‌శౌరి తేల్చిచెప్పడంతో అక్కడితో ఈ ఏజన్సీలోని కార్పొరేట్ల మైనింగ్, లీజుల వ్యవహారం సద్దుమణిగింది. అప్పటినుంచీ గిరిజన చట్టాల సవరణ అనే అంశాన్ని అటు కేంద్ర ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వదిలేశాయి. కాగా ఇప్పుడు మళ్ళీ ఏజన్సీలోని వేలాది ఎకరాల పోడు భూములను కవులు పేరుతో పెట్టుబడిదారులు చేజిక్కించుకోవడం ప్రధాన చర్చగా ఉన్నది. ఐతే ఎవరైతే గిరిజనులు తమ భూములను ఎవరికో ఇతర వ్యక్తులకు అప్పగించామని ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పరు కాక చెప్పరు. మరి ఎవరో పెత్తందార్లు కబ్జాచేశారని చేశారనడానికి ఆధారాలేవని ఎవరైనా అడిగితే అందరం తెల్లమొహం వేయాల్సిందే.

## దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూముల ను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేక రణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నే రు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియం త్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగు తుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబం ధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందిం చాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# నరసింహావతారంలో పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో శుక్రవారం శ్రీసీతారామ చంద్రస్వామి వారు నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారం నడిచి స్వల్పకాలికమైన ... భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నరసింహావతారంలో ఉన్న



స్వామి వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టేజీపై గల సింహాసనంపై

కూర్చోబెట్టి భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన సీహెచ్. బంగారు లక్ష్మీచే మారుతి చిటికెలు -హరికథ కాలక్షేపం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులను, కోలాటాలు, వేదమంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల నడుమ, తిరువీధి సేవను నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరి రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యతో సమాజంలో గొప్ప మార్పు

(మొదటి పేజీ తరువాయి..)

పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే, మహిళల విద్యాభి వృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు. మహిళలు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించగలు గుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు, సిబ్బందిని కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మావతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండు యాదగిరి, సిఐఎం రాజశేఖర్, మన్సూర్, రవి మారుతి పాల్గొన్నారు.

# హత్య కేసు లో వ్యక్తి కి జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, జనవరి 3 - ప్రభాతవార్త:

హత్య కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... 2022 ఫిబ్రవరి 7 న మధ్యాహ్నం షేకు యాకూబ్ పాషా తన తల్లి షేక్ ఫాతిమాతో గొడవపడి దుర్భాషలాడుతూ అమ్మ ముఖం మీద దెబ్బలు కొట్టగా, యాకూబ్ పాషా ను తన తల్లి నెట్టివేయగా కిందపడి దెబ్బ తగిలాయి. అంతలో తన మేనమామ షేక్ లతీఫ్ ఆయన కూతురు రజియాలు వచ్చి ఎందుకు కొడుతున్నావని అడగగా మేనమామ లతీఫ్‌ను పెద్ద బండరాయితో తన ఛాతి మీద మోదగా స్పృహతప్పి క్రింద పడిపోగా, కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకొని వచ్చి ట్రీట్మెంట్ ఉండగా చనిపోయాడు. షేకు లతీఫ్ భార్య బీజాన్‌బి సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగా, దర్యాప్తు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ కోర్టులో చార్జిసీటు దాఖలు చేశారు. కోర్టులో పదిమంది సాక్షులను విచారించిన అనంతరం గొడవ పడుతున్న క్రమంలో తన మేనమామ షేక్ లతీఫ్ రాగా క్షణికావేశంలో బండరాయితో కొట్టడం మానసిక, ఆర్థిక సామజిక స్థితులను పరిగణలోకి తీసుకొని 302 ఐపీసీ ని 304 పార్ట్ 2 ఐపిసిగా మార్చి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసెక్యూటర్స్ రాధాకృష్ణమూర్తి, పివిడి లక్ష్మిలు నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీన్, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఇన్ వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్)హెచ్. సి. ఎన్. వెంకటేశ్వర్ రావు లు సహకరించారు.

# నీతివంతమైన పాలన అందిస్తున్నాం ఎమ్మెల్యే దంపతులు

## ఎవరికీ తలవంచాల్సిన పరిస్థితి లేదు డాక్టర్ మట్ట

సత్తుపల్లి జనవరి 3 ప్రభాత వా ర్త

సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజల మెచ్చే విధంగా అవినీతి అక్రమాలు తావులే కొండ నీతివంతమైన పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్లు అన్నారు. సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం కిరాణా మర్చంట్ హాల్లో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ,అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకల సభలో పై విధంగా ఎమ్మెల్యే దంపతులు వ్యాఖ్యానించారు. గతంలో కోడిపందాలు, పేకాట, గంజాయి, మద్యం మాఫియా తదితరఅసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా ఉండటం వల్ల ఎందరో వ్యక్తులు, యువకులు వీటి పారినపడి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని నేడు అలాంటి అక్రమాలకు తావు లేకుండా నీతి నిజాయితీతో నియోజకవర్గంలో పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు ఏర్పాటు చేయడం



పట్ల ఎమ్మెల్యే దంపతులు ఆ సంఘ సభ్యులు అందరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు సేవ చేయటంలో ఆర్యవైశ్యులు ముందుంటారని ఈరోజు వారు చేసిన ఏర్పాట్లు చెప్పక చెప్తున్నాయని ఆర్యవైశ్యులు సేవలు గురించి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్లుఅన్నారు. తాము ప్రజల కోసం అనునిత్యం భార్యాభర్తలు ఇద్దరం నిద్రాహారాలు లేకుండా వారికోసం పనిచేస్తున్నామని ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఏమి జరిగినా తాము ప్రభుత్వాన్ని సైతం ఎదురించటానికి వెనకాడమని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సింగరేణి పక్కనే ఉన్న కిష్టారం గ్రామంలో బాంబు బ్లాస్టింగ్ ల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చామని ఈ పని కూడా త్వరలో చేసి తీరుతామని ఈ సందర్భంగా వారన్నారు. గంగారం, కిష్టారం, లో వేడుకలు: రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా



దయానంద విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి ప్రముఖ వ్యాపారావేత్త కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) లా ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా వేడుకలు జరిపారు. అదేవిధంగా కృష్టారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు నరుకుల్లా రవిల ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏఎంసీ డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి కాంగ్రెస్ నాయకులు చల్లగొండ్ల నరసింహారావు గాదే చెన్నారావు నరుకుల్ల అప్పారావు కౌన్సిలర్లు పలువురు అభిమానులు నాయకులు ఆర్యవైశ్యం సంగం ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# డాక్టర్ మట్ట జన్మదిన రోజున రూ 3 లక్షల విలువైన సామాగ్రి పంపిణీ

## ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు

సత్తుపల్లి జనవరి 3 తర్వాత వా ర్త

సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధరల ఆధ్వర్యంలో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.



సత్తుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో శుక్రవారం ఆర్యవైశ్య మండల పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా కళ్యాణ మండపంలో ఆర్య వైశ్య సంఘం బాధ్యులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ ల



ఏర్పాటుచేసిన కేకును ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల కట్ చేయగా ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్ జన్మదిన సందర్భంగా మండలా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సోమిశెట్టి శ్రీధర్ లో మూడు లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని పేదలకు వికలాంగులకు చిరు వ్యాపారులకు ఉచితంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద దంపతులు చే పంపిణీ చేయడం జరిగింది. ఐదుగురు వికలాంగులకు ట్రై సైకిలను, ఫుట్ పాతు మరియు చిరు వ్యాపారస్తులకు 20 మందికి చార్జింగ్ బ్యాటరీ లైట్లు, ఐదుగురికి వీధి వ్యాపారాలు చేసుకునే



వారికి తోపుడు బండ్లు, వర్షాలకు వేషవికి తట్టుకునే విధంగా వీధుల్లో ఉండి వ్యాపారాలు చేసుకునే వారికి 12 మందికి గొడుగులను రెండు పాఠశాలలకు రెండు ఇనుప బీరువాలను ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా ఆర్యవైశ్య సంఘం పై బాధ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏఎంసి డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి డిసిసిబి డైరెక్టర్ చలగొల్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు చెన్నారావు దొడ్డ శ్రీనివాసరావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి నరుపళ్ళ అప్పారావు ఇమ్మినేని ప్రసాదు కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఈనెల 9న బహిరంగ వేలం..

కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త)

: మహాశివరాత్రి పురస్కరించుకుని ఫిబ్రవరి 25నుండి 27వరకు కూసుమంచి శివాలయంలో నిర్వహించనున్న జాతరలో దుకాణాల నిర్వహణకు బహిరంగ వేలం జనవరి 9న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్‌రెడ్డి, ఆలయ ముఖ్యకార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 9న శివాలయం ఆవరణంలో కొబ్బరికాయల దుకాణం, లడ్డు,పులిహారదుకాణం, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొనుటకు, బొంగుపేలాల దుకాణం నిర్వహణకు ఆసక్తిగల పాటదారులు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు. ఈ వేలంలో పాల్గొనేవారు ధరావత్తుగా రూ.5వేలు చెల్లిచి పాటలో పాల్గొనవలసిందిగా తెలిపారు. ఈ పాట ఉదయం 11గంటలకు మొదలవుతుందని తెలియజేశారు. పాటలో దుకాణం దక్కించుకున్న పాటదారుడు పాట సొమ్ముమొత్తం అదేరోజు చెల్లించాలని, షరతులు వర్తిస్తాయని తెలియజేశారు.

### పోగొట్టుకున్న ఫోన్లు పట్టుకొన్న ముదిగొండ పోలీసులు



ముదిగొండ ప్రభాతవార్త.

పోగొట్టుకున్న మొబైల్ ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.2లక్షల విలువైన ఫోన్లు ను బాధ్యతగా కనిపెట్టి పట్టుకొని భాధితులకు ముదిగొండ సి ఐ మురళి, ఎస్సై నరేష్ సిబ్బందితో కలసి అందజేశారు.ముదిగొండ మండలంలో పలు గ్రామాల్లో కొంతమంది పనుల నిమిత్తం వెళ్తూ పోగొట్టుకున్న ఫోన్లు ను ఆధునిక సాంకేతికత ద్వారా తిరిగి భాదితులకు అందజేశారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల పిర్యాదు అందిన వెంటనే సి ఐ మోరళి ఆదేశాల తో ఎస్సై నరేష్, కానిస్టేబుల్లు శ్రీను,కోటేశ్వరరావు వారి వివరాలను సేకరించి వెబ్సైట్లో లో పొందుపరిచి దాని యొక్క లోకేషన్ ఆధారంగా కనిపెట్టి భాధితులకు ఫోన్లు ఆందజేయటం జరిగిందని సిఐ తెలిపారు.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటె పోలీసు స్టేషన్ సంప్రదించి పిర్యాదు చేస్తే పోయిన ఫోన్ సిఈఐఆర్ యాప్ ద్వారా కనిపెట్టవచ్చునని సి ఐ మురళి తెలిపారు. బాధ్యతగా విధులు నిర్వహించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు సిఐ అభినందించారు. పోయిన ఫోన్లు దొరకవని అనుకున్న మాకు ముదిగొండ పోలీసులు చొరవ తీసుకొని పోయిన ఫోన్లను తిరిగి పట్టుకొని అప్పగించినందుకు బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.

### అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివే త

ఇల్లెందు టౌన్, ప్రభాతవా ర్త :

అక్రమంగా తరలిస్తున్న గోవులను గురువారం అర్ధరాత్రి హిందూ సంఘాల నేతలు, బిజెవైయం నాయకులు పట్టుకున్నారు. అశ్వాపురం సమీపంలోని బంజర నుంచి సత్తుపల్లికి అక్రమంగా గోవులను కంటైనర్ లో తరలిస్తున్నట్లు తెలియడంతో హిందూ సంఘాల నేతలు, బిజెవైయం నాయకులు బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద పట్టుకొని ఇల్లందు పోలీసుల సమాచారం అందజేసినట్లు వారు తెలిపారు. దింతో పోలీసులు 14 గోవులను తరలిస్తున్న పాల కంటైనర్ ను ఇల్లందు పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడి నుండి పాల్వంచ గోశాలకు పంపారు. హిందూ సంఘాల నేతలు, బిజెవైయం నాయకుల ఫిర్యాదు మేరకు ఇల్లందు పోలీసులు కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నేతలు, బిజెవైయం నాయకులు నరసింహారెడ్డి, రేవల్ల సందీప్, రాహుల్ కొలారియా, రాహుల్ నేత, విశాల్, రోహిత్, ప్రశాంత్, రేవల్ల నాగరాజు, శివకుమార్ ఖండేల్ వాల్ తదితరులు పాల్గొన్నారు.

### వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ..

..టేకులపల్లి, ప్రభాతవార్త:

వార్త జాతీయ తెలుగు దినపత్రిక 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను శుక్రవారం రైతు కూలీలు, హమాలీ కూలీలు ఆవిష్కరించారు. రైతుల సమస్యలు, రైతు కూలీలు, హమాలి ఇతర కూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని రైతు కూలీలు, హమాలీలు అన్నారు. కూలీలతో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు.




## ఛత్తీస్‌గఢ్‌లో జర్నలిస్ట్ హత్య

చర్ల, ప్రభాతవార్త :



జర్నలిస్టు హత్యకు గురైన సంఘటన ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... గత మూడు రోజులుగా కనిపించకుండా పోయిన జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ మృతదేహం కాంట్రాక్టర్ నిర్మాణంలో ఉన్న స్థలంలోని సెప్టిక్ ట్యాంక్‌లో లభ్యమైంది. జర్నలిస్టు మృతదేహం 2 కిలోమీటర్ల దూరంలోని చట్టన్‌పరా ప్రాంతంలో కనున్నారు. అతని ఇల్లు, బీజాపూర్ పోలీస్ స్టేషన్ నుండి 5 కి.మీ దూరంగా ఉన్నాయి. మృతదేహం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి దర్యాప్తు ప్రారంభించారు. ముఖేష్ చంద్రకర్ జనవరి 1 సాయంత్రం ఇంటి నుండి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. అతను రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో, అతని సోదరుడు, జర్నలిస్ట్ యుకేష్ చంద్రకర్ అతని కోసం సన్నిహితుల ఇళ్లలో ,నగరంలోని వివిధ ప్రదేశాలలో వెతికారు. అతనిని కనుగొనడంలో విఫలమైన తరువాత, యుకేష్ చంద్రకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముఖేష్ మిస్సింగ్ రిపోర్టుపై సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఛత్తీస్‌గఢ్ పోలీసుల సూచన మేరకు ఢిల్లీ పోలీసులు ఓ వ్యక్తిని పట్టుకోవడంతో ఈ పురోగతి కనిపించింది. అరెస్టయిన వ్యక్తి స్కానర్‌లో ఉన్న కాంట్రాక్టర్‌కు బంధువు అని, కాంట్రాక్టర్ ప్రమేయం ఉన్నట్లు జర్నలిస్టులు అనుమానిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. కాంట్రాక్టర్ ఆవరణలో ఒకట్రెండు రోజుల్లో సెప్టిక్ ట్యాంక్ నిర్మించడం అనుమానాలకు తావిస్తోంది. కాంక్రీట్‌ను కూల్చివేయగా, ట్యాంక్‌లో పాత్రికేయుడి మృతదేహం కనుగొన్నారు.

## ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి-జీఏఎస్

చర్ల, ప్రభాతవార్త ;



ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బరాజు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వ భూముల్లో నిరుపేద గిరిజనులేనని జెండాలు పాతాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో లంక భూములతో పాటు మండల కేంద్రంలో విలువైన ప్రభుత్వ భూములను గిరిజనేతర భూస్వాములు ఆక్రమించుకున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ఆరోపించారు. 2018 లో గోదావరి పరివాహక గ్రామాల్లో ఎంతో విలువైన లంక భూములను సాక్షాత్తు రెవిన్యూ శాఖ స్వాధీనం చేసుకొని సరిహద్దు రాళ్లు వేసినప్పటికీ ఆ భూముల నుంచి ఆక్రమణదారులు ఇంతవరకు కబ్జాను వీడ లేదని ఆక్షేపించారు. తక్షణమే ప్రభుత్వ భూములను సర్వే చేసి గిరిజన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ చెరువులు సైతం కబ్జాకు గురవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ మేరకు బృందం సభ్యులతో కలిసి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. పూణే రవికుమార్, కోరం చిన్న ముత్యాలు ,కాక వెంకటేశ్వర్లు, కాకా వీరన్న ,అశోక్ ,సోడి రామకృష్ణ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామశివారులో పేకాట శిభిరంపై దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం దాడి చేశారు. కొందరు వ్యక్తులు లక్ష్మీనగరం గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దుమ్ముగూడెం ఎస్సై వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దుమ్ముగూడెం వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పరారయ్యారు. వారి వద్ద నుంచి రూ.8,480లు నగదును, పేకముక్కలను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ అశోక్‌బాబు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సావిత్రిభాయ్‌పూలే జయంతి

### -పలు పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేసిన దుమ్ముగూడెం తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్‌ఫూలే జయంతి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ నివాళులు అర్పించారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి విద్యార్ధులకు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. మండల పరిధిలోని అచ్యుతాపురం, గంగోలు, నర్సాపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్ధులకు పెన్నులు, పుస్తకాలను అందించారు. అలాగే లక్ష్మీనగరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయ్‌ఫూలే జయంతి వేడుకలను నిర్వహించారు.

## మహిళా అధ్యాపకులకు సన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్ ఫూలే జయంతి సందర్భంగా దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులను సన్మానించారు. కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, పలువురు అధ్యాపకులు, సావిత్రిభాయ్‌ఫూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, లైబ్రరీ ఇంచార్జ్ వై.విజయలక్ష్మి, ఫిజిక్స్ అధ్యాపకురాలు రమ్య, సీనియర్ అసిస్టెంట్‌లు కే.జ్యోతిలను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయ్‌ఫూలే జీవిత అంశాలను విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

**-పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాలలో**

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్‌ఫూలే జయంత్రి సందర్భంగా పర్ణశాలలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మీరామ్‌ను ఎంఈవో సున్నం సమ్మయ్య, పలువురు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. తొలుత సావిత్రిభాయిఫూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఏ.జే.ప్రభాకర్, పలువురు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బూర్గంపహాడ్, జనవరి 4, ప్రభాత వార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్,ఎస్,ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని మహిళాఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జి ఛీన్యా అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్తని, ఆమె సతీసాగమ్నన, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు,మూఢ నమ్మకాలను, నిర్మూలించడానికి తను వంతు కృషి చేసిన మొట్టమొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. ఆనాటికాలములో సమాజంలో జరుగుతున్న కులవివక్షత పైన పోరాటం రావటం మొదలుపెట్టిన మొదటి మహిళ. సావిత్రిబాయి పూలే అని అన్నారు . సీనియర్ అద్యాపకులు సిహెచ్, నాగేశ్వరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు,కారణం స్త్రీ నిరక్షరాస్యత, స్త్రీ లను అక్షరాస్యులు గా తీర్చిదిదడం వల్లన సమాజం మెరుగుపడుతుంది.అని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ జి శ్రీనివాస్, అధ్యాపక బృందం,ఎన్. సత్యంద్ర కుమార్,కొండా ముకుందం, టీవీఎస్ ఎన్ మూర్తి,నరేష్, సాహితీ,జరీనాభాను శివ, లక్ష్మీదీపిక, దివ్య, రమేష్, లైబ్రరియన్ పద్మావతి నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం

### ఎస్ఐ రాజేష్

బూర్గంపహాడ్, జనవరి 4,ప్రభాతవార్త:



సారపాక పల్లె ప్రకృతి వనం వద్ద ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు దగ్గర్లో ఉన్న మీ సేవలో లేదా ఆన్లైన్లో కట్టుకోవాలని సూచించారు .మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. మీ కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను జాగ్రత్తగా నడపాలని, కోరారు . ముఖ్యంగా యువత వాహనాలు అతివేగంగా నడపడం వల్ల ఇటీవల కాలంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని యువత బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. యువత తల్లి,దండ్రులను కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహన వేగాన్ని తగ్గించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మీ పయనం ఉండాలని యువతకు సూచించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండాలని తెలియజేశారు.వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

### బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి

బూర్గంపహాడ్, జనవరి 4,ప్రభాత వార్త:

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం బీసీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే 1831 వ సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించారని వివరించారు .ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిసారిగా బ్రాహ్మణీయ కులతత్వం సంస్క ృతి మత వ్యవస్థలపై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్ర పూలే భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు .పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలకు విద్యాభివృద్ధికయి కృషి చేసిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలె అని కొనియాడారు .స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను జీర్ణించుకోలేక స్త్రీలు విద్యారంగంలో ముందుండాలని గ్రహించి తన భార్య అయిన సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి ఉపాధ్యాయులుగా చేశారని తెలిపారు. 1848 పూణే లో మొట్టమొదటిసారిగా పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేనని, వితంతువులకు మళ్లీ పెళ్లి చేయించడం బాల్య వివాహాలుఅడ్డుకొని వారికీ విద్య నేర్పించేది 18961897కాలంలో ఒకవైపు కరువు మరోవైపు ప్లేగు వ్యాధి రావడంతో పేదలు చాలామంది చనిపోయారని అన్నారు. ప్లేగు వ్యాధి వాళ్ళను దగ్గరకు చేర్చుకొని సేవలు చేసింది, ఆ వ్యాధి ఆమెకు వస్తదని తెలిసినా ఆమె వెనుకడుగు వేయని దీరవనిత. సామాజిక సంస్క ృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ మన ఆశయాలను వాస్తవచారణలుగా మార్చుకొనే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాత గా నిలవటమే సావిత్రి బాయి గొప్పదనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, పినపాక నియోజకవర్గం ఇంచార్జి నిదానపల్లి బాలకృష్ణ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, ప్రధాన కార్యదర్శి మేకల నరసింహరావ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావ్, విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయిరాం, కార్యదర్శి గోపి, బీసీ నాయకులు ఆరె సతీష్ బీసీ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

- రూ.2 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం
- రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం
- స్థానిక ప్రజా ప్రతినిధులతో నియోజకవరాన్ని అభివృద్ది పథంలో నిలుపుతాం
- రాష్ట్రవ్యాప్తంగా రూ.657 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు
- జిల్లాలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*

జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్అండ్బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌తో కలిసి





ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా రూ.657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మోలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది..... జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తాను, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మోలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాను. కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు



పెద్దపీట ఏయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మోలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగింది. గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి.. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా మరియు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో నీరు అని అర్థం. ఈ పేరు గోదావరి నది మరియు ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది మరియు బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుంది. అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ ఆవిష్కరణ



*ములకలపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:*

పలు ప్రజా సమస్యల సాధనకై అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించ తలపెట్టిన 'ఆల్ ఇండియా డిమాండ్ డే' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మండల నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మండల కేంద్రం ములకలపల్లిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 200ల యూనిట ఉచిత కరెంట్ అందరికి అమలు కాలేదని ఈ విషయంపై అధికారులను అడిగితే సాంకేతిక లోపాలని అందుకే అందరికి రాలేదని చెబుతున్న పరిస్థితి నెలకొందన్నారు. అదే విధంగా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ కాలేదని, రైతులకు బ్యాంకు రుణాలు కూడా ఇప్పటికి బ్యాంక్ అదికారులు రుణాలు ఇవ్వలేదని దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కావున రైతుందరికి ఏ ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా కొత్తరేషన్ కార్డుల ప్రక్రియను చేపట్టాలని, సాగు భూములకు రైతుభరోసా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలు, చిన్న సన్న కారు రైతులకు అటవీహక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, భూమి లేని వారికి భూమి, ఇల్లు లేని వారికి ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగ, కార్మిక విదానాలను అవలంభిస్తుందని వాటిని విరమించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘ డివిజన్ కార్యదర్శి నకిరికంటి నాగేశ్వరావు, మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:*

స్థానిక లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినా సావిత్రీ భాయ్ పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి, మహిళా ఉపాధ్యాయుల ఎనలేని సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి ఆర్ ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వై వి సురేష్, శ్రీనివాస సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

## టీయూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

*పాల్వంచ టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్,

# మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన కొత్వాల

*పాల్వంచ టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులుఘన స్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాల్వంచలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువ కప్పి సత్కరించారు. పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), పాండురంగాపురం గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన పొంగులేటి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం



రఘురాంరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు లను స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కొత్వాల శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాపా శ్రీను, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు, దొప్పలపూడి సురేష్ బాబు, కాపర్తి వెంకటాచారి, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, సాదం రామకృష్ణ, కందు కూరి రాము, దారా చిరంజీవి, డిష్ నాగేశ్వర రావు, చాంద్ పాషా, పులి సత్యనారాయణ, నల్లమల్ల సత్యం, ఉండేటి శాంతివర్ధన్, జాలే కరుణాకర్ రెడ్డి, సామా వెంకట్ రెడ్డి, భూక్యా గిరి ప్రసాద్, బీ మధు, నాగిరెడ్డి, బోసెట్టి సాంబయ్య, సామా జనార్దన్ రెడ్డి, భద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎల్పిఏ క్యాలెండర్ ఆవిష్కరణ




*కొత్తగూడెం లీగల్, జనవరి 3 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శుక్రవారం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఏ ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పాటిల్ వసంత్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... మహాత్మ పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ఈ సంస్థకు పునాది అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, గౌరవానికి అర్హుడని అన్నారు. ఐఎల్పిఏ ఈ విలువలను సమాజంలో విస్తరించేందుకు పాటుపడుతోందని, జనవరి 3న విద్యా తల్లి సావిత్రిబాయిఫూలే జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ప్రాశస్త్యమైందని అన్నారు. ఇది వారి విద్యా విప్లవానికి ఇచ్చే గొప్ప గౌరవం” అని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... స్వేచ్ఛ, సమానత్వం, న్యాయబద్ధతను ప్రజల్లో చైతన్యం చేయడంలో ఐఎల్పిఏ అగ్రగామిగా ఉందని, రాజ్యాంగ పరిరక్షణకు ఈ సంస్థ స్ఫూర్తిదాయకంగా పనిచేస్తోందన్నారు. సమాజంలో అన్ని వర్గాల మనుషులు సమాన హక్కులు పొందాలన్న లక్ష్యంతో ఐఎల్పిఏ నిరంతరం ముందుకు సాగుతోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ భానుమతి, న్యాయమూర్తులు రామారావు, సాయిశ్రీ హాజరయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఐ ఎల్ పి ఏ ప్రతినిధులు సీనియర్ న్యాయవాది వివి సుధాకర్ రావు, మహిళా న్యాయవాది భానుప్రియ, గాజుల రామ్మూర్తి, జే గోపికృష్ణ, బండ్ల రాజశేఖర్, నరసింహ చారి, సాదిక్ పాషా, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరిప్రసాద్, దొడ్డ సామంత్, వై.వై. నాయుడు, అంకుష్ పాషా, రాధాకృష్ణ, జి.వి.కె. మన్మోహర్, రామారావు , సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భగా జిల్లా సింగరేణి కాలరీస్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సిహెచ్ శారద, ఎస్సీ కంపెనీ ఫిజికల్ డైరెక్టర్ కే సావిత్రి, రుద్రంపూర్ స్కూల్ అసిస్టెంట్ కె లక్ష్మి, రామకృష్ణాపురం ఎస్ జి టి జి పూర్ణ, మరియు టీచర్ ఇంతియాజ్ బేగంలను సన్మానించారు.

## యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్‌గా శివకుమార్



*రుద్రంపూర్, జనవరి 3 - ప్రభాతవార్త:*

జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన చీకటి కార్తీక్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంతుడుపుల శివకుమార్‌మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల యూత్ కాంగ్రెస్ మండలం ప్రెసిడెంట్‌గా ఎన్నికైన అంతడుపుల శివకుమార్ ఆగస్టు 12వ తారీకు నుండి సెప్టెంబర్ 12 వ తారీకు ఐవైసీ ఆప్ ద్వారా జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో స్టేట్ నుండి మండలాల వారిగా జరిగిన ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం యూత్ అధ్యక్షుడిగా గెలుపొందారు. రుద్రంపూర్ గ్రామపంచాయతీ తిలక్ నగర్ నివాసి మాజీ వార్డు నెంబర్ అంతడుపుల శివకుమార్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపులో భాగమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి , ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మురళికి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్‌కి, తన స్నేహితులకు నా గెలుపులో భాగమైన చుంచుపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఓటర్ మహాశయులకు నా శ్రేయోభిలాషులందరికీ కూడా కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

## ఘనంగా హనుమాన్ ఛాలీసా పారాయణం



*పాల్వంచ టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*

నవభారత్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించారు. 108 సార్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నవనగర్ నవభారత్ లో ధనుర్మాసం సందర్భంగా హనుమాన్ చాలిసా పారాయణం చేశారు. మొత్తం 108 సార్లు ఈ పారాయనం చేస్తారు. గత 11 సంవత్సరాలు విజయవంతంగా ఈ హనుమాన్ ఛాలీసా పారాయణం జరుగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మూడు గంటల వరకు హనుమాన్ చాలిసా పారాయణం జరుగగా, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన అర్చకులు నడదూర్ శేషాచార్యులు వెంకట మురళీకృష్ణ చార్యులు, భాస్కర్ భక్తబృందంతే హనుమాన్ చాలిస్తాను తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



*కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించారని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె జయంతివేడుకలు నిర్వహించారు. సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్పోరేట్ సెక్రటరీ అయిన సునీత దేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్, నాగేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వరరావు, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



*కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి, ఇక్బాల్ ఖురేషి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్ గారు, ఎండి అమీర్ ఖాద్రి గారు, సీనియర్ న్యాయవాది ఎం ఏ రజాక్ గారు, జల్లేపల్లి కాశీ విశ్వనాథం గారు, మంచి కంటి వెంకయ్య గారు, ఎండి అన్వర్ గారు, సిపిఐ పట్టణ నాయకులు ఏఐటియుసి జిల్లా ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి ఎండి బాబు జాని ఖాన్, ఎండి జమాల్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



*జూలూరుపాడు, జనవరి 3 - ప్రభాతవార్త:*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జూలూరుపాడు కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరుపుకోవాలని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించు కోవాలన్న ఆదేశాల మేరకుసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని సుమారు 20 మంది మహిళ ఉపాధ్యాయులను సావిత్రి పూలే జన్మదినోత్సవాన్ని కొనియాడుతూ ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు, ఇడుపుల రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



*జూలూరుపాడు, జనవరి 3 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెపిఆర్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్ర బాయి పూలే అని కొనియాడారు. ఓ మహిళ తన నిర్ణయాలు తానే తీసుకోవాలంటే విద్య అవసరమని పేర్కొన్నారు. మహిళల విద్య కోసం 1948, జనవరి ఒకటవ తేదీ తొమ్మిది మంది విద్యార్థులతో పాఠశాల స్థాపించి బాలికల విద్యకు ఆధ్యులయ్యారని పేర్కొన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయని, సమాజంలో అంటరానితనం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి, మహిళలను చైతన్యవంతులను చేయడంలో ఆమె చేసిన కృషి మరువలేనిదన్నారు. ముందుగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెపిఆర్ ఫౌండేషన్ ఇడుపుల రాజు,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోత్ ధర్మ , సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు, మండల నాయకులు రాయల సీద్దు, కంచిపోగు నరసింహారావు, గార్లపాటి వెంకట్, అభిమిత్ర,ఆలగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన నూకల రంగారావు

*పాల్వంచ టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు నూకల రంగారావు కోరారు. జిల్లా పర్యటనలో పాల్వంచకు వచ్చిన మంత్రిని ఆయన మర్యాద పూర్వకంగా ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. వెంటనే ఈ కేసులు పరిశీలించాలని జిల్లా ఎస్పీని మంత్రి ఆదేశించారన్నారు.

## సావిత్రి బాయి పూలే కు ఘన నివాళి



బోనకల్.. ప్రభాతవార్త,,

మహిళల చదువులోనే సావిత్రి బాయి బ్రతికుంటారు, అందరం కలిసి బ్రతికిద్దాం: బీపీ నాయక్..ఆడపిల్లలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుంది. సమాజంలో ఉన్న రుగ్మతలన్నీ తొలుగుతాయని నమ్మి స్త్రీ విద్య కోసం అహర్నిశలు కృషిచేసిన మాతృమూర్తి శ్రీ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ , సిపిఎం మధిర డివిజన్ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఆర్ జె సి విద్యా సంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ, బోనకల్ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారిమణుల ఆశయ సాధన సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు "సంపూర్ణ ఆరోగ్య సేవలు" అందించాలి

### ఆకస్మికంగా సబ్ సెంటర్ తనిఖీ చేసిన డిఎమ్ హెచ్ఓ

మధిర జనవరి 4 ప్రభాతవార్త



ప్రభుత్వం పేద వర్గాల ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించేందుకు యంత్రాంగం పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బానోత్ కళావతి బాయి ఆదేశించారు. శుక్రవారం మధిర మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో ఉన్న పల్లె దవఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య అధికారులు బృందంతో కలిసి సందర్శించిన ఆమె దవాఖానాలో అందుతున్న ఆరోగ్య సేవలు రికార్డులు పరిశీలన చేసి సిబ్బంది హాజరు తనిఖీ చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని సూచించారు. గ్రామంలో జంగాల బజారులో ప్రజలకు వివిధ సంచార ప్రాంతాలకు వారు వ్యాపారం నిమిత్తం వెళ్లి వస్తుంటారని. వీరికి దీర్ఘ కాలిక వ్యాదులపై అవగాహన కల్గి ఉండాలని అదే విధంగా ప్రధానంగా టీబీ వ్యాధి పై ప్రత్యేక అవగాహన కల్గి ఉండాలని వివరించారు. జిల్లా వ్యాది నిరోధక టీకాలు ప్రోగ్రామ్ అధికారి డా. చందు నాయక్ అసంక్రమిక వ్యాధులు నియంత్రణ ప్రోగ్రామ్ అదికారి డా. రామారావు చేతుల మీదుగా టీబీ బులిటెన్ ను ఆవిష్కరణ చేసినారు. అనంతరం గ్రామ ప్రజలు చే టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ప్రతిజ్ఞ చేయించారు.స్థలం, భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన దాతలు మహదేవపురం పల్లె దవఖానా కోసం స్థలం ఇచ్చి నూతన భవనం నిర్మాణం కోసం ప్రముఖ కాకతీయా కమ్మజన సంఘ సభ్యులు స్వర్గీయ పుతుంభక రామ సీతమ్మ పురుషోత్తం దంపతులకుమారులు చే భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చారు. ఈ స్థలం ప్రముఖులు శ్రీకృష్ణ ప్రసాద రావు మాజీ సర్పంచ్ మొండెం వెంకయ్య పుతుంబాక హనుమంత రావు ఆధ్వర్యంలో ఆ స్థలాన్ని డిఎంహెచ్ఓ కళావతి బాయ్ వైద్య బృందం చూసి పరిశీలన చేసినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వి రాజ్ ఎం ఎల్ హెచ్ పి ఐశ్వర్య ఎఎన్ఎమ్ సత్యవాణి, విజయకుమారి టీబీ యూనిట్ సిబ్బంది సందీప్, శివ ఆశ కార్యకర్తలు జిపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదువు తోనే దేశ అభివృద్ధి...

రుద్రంపూర్, జనవరి 3 - ప్రభాతవార్త:

"చదువు సంస్కారం నేర్పుతుంది. చదువు సమాజం లో హుందాగా గౌరవం గా జీవించేలా చేస్తుంది" అని కొత్త గూడెం మండల విద్యాశాఖ అధికారి దయాల్ అన్నారు. రామవరం లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారి సాయంత్రం పూట అల్పాహారంగా నెల రోజులకు సరిపడా పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచింది

బోనకల్. ప్రభాతవార్త,,




ప్రభుత్వ పాఠశాలలో 8వ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞాన పోటీ పరీక్ష ఇంగ్లీష్ ఒలంపియాడ్ జడ్పీహెచ్ఎస్ బోనకల్ నందు జరిగినది మండలంలోని పది హైస్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహసిల్దార్ శ్రీ పున్నాం చందర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు మండల విద్యాశాఖ అధికారి శ్రీ దామల పుల్లయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని సబ్జెక్టులకు కూడా ఇలాంటి మండల స్థాయి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఇటువంటి పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తాయని పేర్కొన్నారు అంతేకాక ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా ఉపాధ్యాయులను జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సన్మానించారు మండల స్థాయి ఒలంపియాడ్ మొదటి బహుమతిని భాను ప్రకాష్ జెడ్పిహెచ్ఎస్ ఆళ్ళపాడు, ద్వితీయ బహుమతిని చంద్రిక జడ్పీహెచ్ఎస్ రావినూతల, డిబేట్ పోటీలో మొదటి బహుమతి జాహ్నవి జడ్.పి.హెచ్.ఎస్ బ్రాహ్మణపల్లి ద్వితీయ బహుమతి రేస్పల్ల జడ్పిహెచ్ఎస్ గోవిందాపురం గెలుపొందారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే శారద మండల ఇంగ్లీష్ టీచర్స్ ఫోరం కన్వీనర్ కే లక్ష్మణరావు, ముంతాజ్ కోకన్వీనర్ నాగ మహేష్ పాల్గొన్నారు

## వేంకటేశ్వర్లును పరామర్శించిన సిపిఐ నాయకులు.

బోనకల్: ప్రభాతవార్త,,

మండలంలోని రాపల్లి గ్రామానికి చెందిన ఏనుగు వెంకటేశ్వర్లు



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సీపీఐ నాయకులు ఏనుగు గాంధీ సహకారంతో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి యంగల ఆనందరావు, శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ లు పరామర్శించి, వారి చేతుల మీదుగా మందులను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఐ కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ఎంతటి కష్టమొచ్చిన అధైర్యపడవద్దని, రానున్న రోజుల్లో పార్టీ వైద్య సహాయం అందిస్తుందని వెంకటేశ్వర్లుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏనుగు వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి

బోనకల్. ప్రభాతవార్త,,

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని జానకిపురం కాంప్లెక్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుటకు నిర్ణయించడం శుభ పరిణామంని హర్ష వ్యక్తం చేశారు. నేటి ఉపాధ్యాయులు ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని అన్నారు. తదనంతరం కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ జల్లా కోటయ్య, పూర్వ అసిస్టెంట్ సెక్రటరీ ఎ. అంజయ్య, మహిళా ఉపాధ్యాయులు పద్మారాణి, విపుల, ఉషారాణి, రామకృష్ణ మ్మ, గంగాభవాని, బేబి, ముంతా జ్, సునీత ,సుధా, నాగశ్రీ, పావని, మోనిక, జ్యోతి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు, రామకృష్ణ, పి ఆర్ టి యు మండలఅధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యాయులు రామారావు నాగేందర్, శ్రీను కాంతారావు తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఇంగ్లీష్ టాలెంట్‌టెస్టులో ప్రథమస్థానం సాధించిన మాటూరు విద్యార్థిని



మధిరరూరల్, జనవరి 3, ప్రభాతవార్త:

మధిర మండలస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్థానిక టీపీఎం పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ టాలెంట్‌టెస్టు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో మాటూరు హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని వేముల సిరిచందన ప్రథమస్థానం, వక్తృత్వ పోటీల్లో ముదిగొండ తేజశ్రీ తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్ల భాషపై పట్టుసాధించేలా కృషిచేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు సంక్రాంతి శ్రీనివాసరావుకు, ప్రతిభ చూపిన సిరిచందన, తేజశ్రీకి పాఠశాల ఉపాధ్యాయులతోపాటు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలందించాలి



మధిరరూరల్, జనవరి 3, ప్రభాతవార్త:

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ బాణోతు కళావతిబాయి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మహదేవపురం పల్లెదవాఖాను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. టీబీ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య బృందం మధిర టీబీ యూనిట్ తరపున టీబీ అవగాహన క్లబ్ పెద్దలు, యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా టీబీ జబ్బుపై ప్రధానమంత్రి ముక్తా భారత్ అవగాహన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. అనంతరం గ్రామప్రజలతో టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. పల్లె దవాణా కోసం స్థలాన్ని దానమిచ్చిన పుతుంబాక రామతులశమ్మ, పురుషోత్తం కుటుంబసభ్యులను అమె అభినందించారు. దానమిచ్చిన స్థలాన్ని ఆమె వైద్య బృందంతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ చందునాయక్, జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారి ఎం.దుర్గ, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, ఎల్‌హెచ్‌పీ ఐశ్వర్య, రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక కృష్ణప్రసాద్ వైద్యసిబ్బంది సత్యవాణి, విజయకుమారి పాల్గొన్నారు.

# నరసింహావతారంలో అభయమిచ్చిన భద్రాద్రి రామయ్య

**-నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు వామనావతారంలో స్వామి వారి దర్శనం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ



ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని నాలుగవ అవతారమైన నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి అభయమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు నరసింహావతారం విశిష్టతను వివరించారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురిచేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారం నడివి స్వల్పకాలికమైన ... భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూతగ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్నవారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుంచి విముక్తి పొందుతారని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-నేత్రపర్వంగా సాంస్కృతిక కార్యక్రమాలు :** వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల వరకు భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీరామరక్ష భజన మండలి ఆధ్వర్యంలో భజన, 2 గంటల నుంచి 4 గంటల వరకు విశాఖపట్నంకు చెందిన కే.జేజినారాయణచే రాయభారం -హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన పీ.అఖిలచే భక్తి సంగీతం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు పాల్వంచకు చెందిన బీ.లక్ష్మీచే భరతనాట్యం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన సీహెచ్. యశస్వి స్నిగ్ధచే భక్తి సంగీతం, 6.30 నుంచి 7 గంటల వరకు వరంగల్‌కు చెందిన టీ.రేణుక నృత్య అకాడమీ నుంచి కూచిపూడి నృత్యం, 7 గంటల నుంచి 7.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన వర్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కర్నాటక సంగీతం, 7.30 నుంచి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ధన్విసుమేధచే భరతనాట్యం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు విశాఖపట్నంకు చెందిన శ్రీసాయినాట్యభారతి అకాడమీ ఆధ్వర్యంలో బి.శిరీషరాణిచే కూచిపూడి నృత్యం, 8.30 నుంచి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన జీ.శ్రీహరితచే కూచిపూడి నృత్యం, 9 గంటల నుంచి 11 గంటల వరకు వినాయక నాట్య మండలి (సురభి) ఆధ్వర్యంలో భూ కైలాస్ -నాటకం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు కన్నులారా చూసి నేత్రానందం పొందారు.

**-నేడు వామనావతారంలో స్వామి వారి దర్శనం :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం శ్రీమహావిష్ణువు అవతారాలలో ఐదవ అవతారమైన వామనవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. దేవతల సర్వసంపదలను తన స్వాధీనం చేసుకున్న రాక్షణ రాజైన బలిచక్రవర్తి దగ్గరికి శ్రీహరి వామనరూపంలో వెళ్ళి మూడు అడుగులు దానంగా స్వీకరించి, ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో



ఆకాశాన్ని, మూడవ అడుగుతో త్రివిక్రముడై బలితలపై మోపాడు. ఈ అవతారాన్ని దర్శించడం వలన గురుగ్రహ బాధలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి:

**-మండల విద్యాధికారి రమ**


*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల భద్రాచలం నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సహాధ్యక్షులు సునీత అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తోటమల్ల రమ మాట్లాడుతూ ... విద్యార్థులు సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, రాజ్యాంగం ప్రసాదించిన అవకాశాలను ఉపయోగించుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను అజ్ఞానాన్ని తొలగించడం కేవలం విద్యాభివృద్ధి ద్వారానే సాధ్యమని సమాజ మార్పుకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి అని కొనియాడడం జరిగింది. మహిళా సాధికారతే ధ్యేయంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తుక్కుగూడలో ప్రధానోపాధ్యాయులపై జరిగిన సంఘటనను అందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. 10 సంవత్సరాల నుండి టీఎస్ యుటిఎఫ్ ముందు నుండే సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం చేయడం సంఘానికి ఉన్న ముందుచూపుకు నిదర్శనమని తెలియజేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల కోశాధికారి ఎస్. ఆశాలత, కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వార్డెన్ సుభాషిని, కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి భాయిపూలే జయంతి వేడుకలు

*చర్ల, ప్రభాతవార్త :*



టీఎస్‌యూటీఎఫ్ చర్ల మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షురాలు జీ.వసంత, పాఠశాల ప్రధానోపాద్యాయురాలు బీ.బీసమ్మ, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ.మురళిమోహన్‌లు మాట్లాడుతూ .. సావిత్రిభాభాయిపూలే జీవిత విశేషాలను నేటి ఆధునిక సాంకేతిక సమాజంలో బాలిక విద్య గురించి స్ఫూర్తివంతమైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులైన బీసమ్మ, అమ్మజీ, పద్మావతి, వీణ, ధనలక్ష్మిలను సన్మానించారు. టీఎస్‌యూటీఎఫ్ జనరల్ సెక్రటరి వీ.బాలకృష్ణ, సెక్రటరి కే.శ్రీలక్ష్మి, వాణిశ్రీ, సమ్మక్క, తిరుమల, జయలక్ష్మి, సీ.హెచ్.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

*బూర్గంపహాడ్ ,జనవరి 4,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలానికి చెందిన తాసిల్దార్ ముజాహిద్, మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి లు నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం మణుగూరు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు స్వీట్ ను అందించి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మండల అభివృద్ధి విషయంలో అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని నూతన సంవత్సరంలో కూడా ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సునీల్ శర్మ, పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నగరపాలక ఉద్యోగుల తేనేటి విందులో పాల్గొన్న మేయర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 3 ప్రభాత వార్త*

నూతన సంవత్సరం సందర్భంగా నగర పాలక సంస్థ కార్యాలయం నందు నగరపాలక సంస్థ ఉద్యోగుల తో తేనేటివిందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు పాల్గొని కార్పొరేషన్ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగస్తులు అందరూ తమ విధులలో మంచిగా పేరు తెచ్చుకోవాలని అలాగే కార్పొరేషన్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సహాయ కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా, మేనేజర్ విజయానంద్, ఈ ఈ కృష్ణలాల్, డి ఈ మాధవి,ధరణి కుమార్, శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, ఆర్వో జి శ్రీనివాస్, అకౌంట్ సెక్షన్, శివలింగం, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, శానిటేషన్ సూపర్వైజర్, సాంబయ్య, ఇన్స్పెక్టర్లు ఎస్ఫేలు ఆపరేటర్లు తదితరులు, పాల్గొన్నారు అనంతరం మేయర్ గారి చాంబర్ నందు వార్డ్ ఆఫీసర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## హార్వెస్ట్ లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి3, ప్రభాత వార్త:*




సావిత్రీబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జనవరి 3వ తారీఖును మహిళా ఉపాధ్యాయ దిన్సోవంగా ప్రకటించడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం హార్వెస్ట్ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలకు ప్రత్యేక సమాశేశాన్ని ఏర్పాటుచేసి వేడుకలను నిర్వహించి, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ సమాజంలో విద్యావెలుగులను నింపడంలో మహిళా ఉపాధ్యాయినీల పాత్ర అద్వితీయమని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తులో ఎనలేని కృషికి నిదర్శనమే ఈనాటి విద్యార్థినీ, విద్యార్థుల ప్రతిభాపాఠవాలకు కొలమానమని అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి..**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**



*ఖమ్మం, జనవరి 3, ప్రభాత వార్త :*

సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**గతంలో వారిని గుర్తించి బైండోవర్ కేసులు**

**గెస్ట్ హౌస్లు తోటల్లో భూములపై పక్కా నిఘా**

**గ్రామ మండల డివిజన్ స్థాయిల్లో టీం బృందాలు**

**నిషేధితచైనీస్ మాంజా నిలవలపై దృష్టి**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

*క్రైమ్ ఖమ్మం జనవరి 3 ప్రభాతవార్త :*



రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకొని కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు, శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ కోడి పందేలు నివారించే దిశగా పోలీసులు చర్యలుచేపట్టాలని ఆదేశించారు, ఖమ్మం కమీషనరేట్ పరిధిలోని కోడిపందాలు నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరించారు, ప్రధానంగా గ్రామ డివిజన్ మండల స్థాయిలో టీం బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు, పకడ్బందీగా ప్రణాళికలు జూదం కోడి పందాలు జరుగుతున్న సమాచారం అందిన వెంటనే అప్పటికి వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలన్నారు, వీటి నిర్వహణకు గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై తోటలో భూముల్లో ఆడే వారిపై కేసులునమోదు చేయాలన్నారు, బెట్టింగు పేకాట శిబిరాలపై నిరంతరం దాడులు చేసి కట్టడి చేయాలన్నారు , గత సంవత్సరంలో కోడిపందాలు ఆడిన వారిని కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసును నమోదు చేయాలని కోరారు, కోడి పందేలు నిర్వహించకూడదని అమలు చేస్తూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, చైనీస్ మాంజా అమ్మకాలు నిలవలపై కూడా శాఖాపరమైన చర్యలు తప్ప న్నారు, మానవ ప్రాణాలకు పక్షులకు జంతువులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజా పై అన్ని పోలీస్ స్టేషన్లో హౌస్ ఆఫీసర్లు సీరియస్గా దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వెనకాడొద్దు అన్నారు, షాపులో నాన్ బయో డిగ్రే డబుల్, సింథటిక్ ఉత్పత్తులతో తయారుచేసి అమ్ముతున్న దుకాణాలపై కేసులు పెట్టాలన్నారు, గాలిపటాలు ఎగురవేసే సందర్భంలో మాంజా కొనుగోలు చేసి న సమయాల్లో కస్టమర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొరిపల్లి శ్రీనివాస్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 3 ప్రభాత వార్త*

రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ

## మార్కెట్ చైర్మన్ గా ఎర్రగర్ల హనుమంతరావు

*రఘునాథపాలెం జనవరి 3 ప్రభాత వార్త*



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకొని రెండవ ఏడాదిలోకి అడుగుపెట్టి సందర్భంగా సంక్రాంతి కానుకగా మండల ప్రజలకు కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ ను వరంగా ఇవ్వనున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమంతరావు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రఘునాథపాలెం మండలం నుంచి అత్యధిక మెజార్టీతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించడం జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో మూడు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ రఘునాథపాలెం మండలం వి వెంకటయపాలెం కు చెందిన మాజీ ఎంపీటీసీ ఎర్రగర్ల హనుమంతరావు వైపు మంత్రి ముగ్గు చూపినట్లు తెలుస్తోంది. బిసి సామాజిక వర్గానికి చెందినవాడు కావడం, గత బిఆర్ఎస్ పాలనలో ఎంపీటీసీ ఎన్నికల్లో అధికార పార్టీతో పాటు అన్ని పార్టీలు ఏకమైన హనుమంతరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అంతేకాకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సంక్షేమమే తనదేయంగా భావించే వ్యక్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వరించబోవటం పట్ల గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగర్ల హనుమంతరావు తోలిత టిడిపి పార్టీలో ఎక్కువ కాలం కొనసాగారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంత్రి నాగేశ్వరరావు అనుచరునిగా మండలంలో చురుగ్గా పనిచేస్తున్నారు. గతంలో హనుమంతరావు భార్య ఎర్రగర్ల పద్మ మంత్రి తుమ్మల హయాంలో వైస్ ఎంపీపీగా కొనసాగారు.

## 43వ డివిజన్ పర్యటించి న మేయర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 3 ప్రభాత వార్త*

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 43వ డివిజన్ నందు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పర్యటించారు. డివిజన్ అభివృద్ధి లో భాగంగా మంజూరై ఉన్న సీసీ డ్రైనేజీ, కల్వర్టులు పనులను త్వరగా ప్రారంభించి పూర్తిచేయాలని, అత్యవసరమైన పనులను త్వరగా చేపట్టాలని, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని 43 వ డివిజన్ కార్పొరేటర్ బి జి క్లైమేట్, మేయర్ ని కోరారు. ధ్వంసమై ఉన్న కల్వర్టును మేయర్ పరిశీలించారు. డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులను మంజూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారితోపాటు కటుకూరి సతీష్ రెడ్డి, ఉపేందర్, తదితరులు ఉన్నారు.






## పోలీసులుఅదుపులో పేకాట రాయుళ్ళు

*క్రైమ్ ఖమ్మం జనవరి 3 ప్రభాతవార్త :*

అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారాన్ని పురస్కరించుకొని కొంతమంది పేకాడుతున్న పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులో తీసుకున్న సంఘటన ఇది. ఖమ్మం నగర టాస్క్ ఫోర్స్, ఖానాపురం ఆవేలి పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, శుక్రవారంజిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పేకాడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు, కైకొండాయిగూడెం గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాడుతున్న వారిలో ముగ్గురుని అదుపులో తీసుకున్నారు మరో నలుగురు పరారీలో ఉన్నారని సర్కిల్ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ తెలిపారు టౌన్ ఏసిపి ఏసీపీ ఎస్ వి రమణమూర్తి టాస్క్ ఫోర్స్ ఏసిపి తోమాల రవి పర్యవేక్షణలో సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు నిందితులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## యాదవులకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలి

**అఖిల భారత యాదవ మహాసభ**

**రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వక్తల డిమాండ్**

*ఖమ్మం జనవరి 3, ప్రభాత వార్త:*

బీసీ కులాలలో అధిక జనాభా గలిగిన యాదవులను పార్టీలు, ప్రభుత్వాలుఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, గద్దెనెక్కిన తర్వాత యాదవులకు పదవులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ విషయాన్ని సహించేది లేదని, భవిష్యత్తులో ఇదేవిధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రతిఘటన తప్పదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి రమేష్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీలను ఉద్దేశించి హెచ్చరించారు. శుక్రవారం శుభం కన్వెన్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. తెలంగాణ జనాభాలో దాదాపు 20 శాతం ఉన్న యాదవులకు చట్ట సభలలో గాని రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో గాని, జిల్లాస్థాయి పదవులలో గాని నేటి ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని, గత ప్రభుత్వంలోనే కనీసం గుడ్డిలో మెల్లగా అన్నట్లు అవకాశాలు వచ్చాయని, ఈనాటి అధికారపార్టీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని, ఇదే విధంగా కొనసాగితే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో తమ సత్తా చూపక తప్పదని, వెంటనే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను, జిల్లాస్థాయి పదవులను ప్రకటించాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో యాదవులకు గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు ఆసరా పెన్షన్ కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల రవీందర్ యాదవ్, ఈశ్వరమ్మ, మహబూబ్ నగర్ నుండి శ్రీనివాస్ యాదవ్, మేకల రాజేందర్, బొంతు శ్రీదేవి యాదవ్, గొర్ల యశ్వంత్, బమ్మిడి శ్రీనివాస్ పోచబోయిన శ్రీహరి, మైల్ కోల్ మహేందర్, శేఖర్ యాదవ్, యడ్ల హరిబాబు, తోడేటి లింగరాజు, పల్లెబోయిన శ్రీనివాస్ వేల్పుల రవికుమార్, మేకల మల్లికార్జునరావు మరియు జిల్లాల నుండి యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.






## క్రీడాకారులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03 :*



ఇటీవల హైదరాబాద్ విద్యుత్‌సౌధలో జరిగిన టీజీ జెన్కో ఇంటర్‌ప్రాజెక్టు వాలీబాల్ టోర్నమెంట్‌లో భద్రాద్రి థర్మల్‌పవర్‌స్టేషన్(బీటీపీఎస్) క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితియస్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా శుక్రవారం బీటీపీఎస్ చీఫ్‌ఇంజనీరు బి.బిచ్చన్న క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీజీ జెన్కో యాజమాన్యం సంస్థ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని, క్రీడాకారులను, కళాకారులను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు.

## లారీఓనర్స్ డైరీ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03 :*



మణుగూరు లారీ ఓనర్స్ ఆఫీసు నందు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యతో కలిసి మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సీపీఐ నియోజకవర్గ సెక్రెటరీ సరెడ్డి పుల్లారెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు ఎం.బాలసత్యనారాయణ, సెక్రెటరీ ఎం.సురేందర్‌రెడ్డి, కోశాధికారి పి.జయపాల్‌రెడ్డి, బీవీ.రవి, సరెడ్డి రాఘవరెడ్డి, మిడిదొడ్ల నాగేశ్వరరావు, తూపూడి గోవింద్, వెంకన్నబాబు, వెంకటసోములు, తాతబ్బాయి, తూపూడి శ్రీను, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్‌జిమ్ ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు**

**వాకర్స్ అసోసియేషన్ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03 :*

మణుగూరు పట్టణంలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ క్రీడామైదానంలో ఓపెన్‌జిమ్ ఏర్పాటుచేసి కంపౌండ్‌వాల్ నిర్మాణం చేయాలని కోరుతూ మణుగూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రావులపల్లి రామ్మూర్తి, సామా శ్రీనివాసరెడ్డి, ఎ.అశోక్‌రెడ్డి, నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర జెండా నీడలో పోడు సాగు గిరిజనులు

**పోడు భూములను పరిశీలించిన**

**సిపిఎం పార్టీ జిల్లా బృందం**

**గిరిజనులు సాగు చేస్తున్న**

**భూములకు పోడు పట్టాలు ఇవ్వాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి**

**మచ్చ వెంకటేశ్వర్లు**

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త,జనవరి 03:*



అశ్వాపురం లోని మారుమూల గ్రామమైన మనుబోతులగూడెం గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములను సిపిఎం జిల్లా కమిటీ బృందం శుక్రవారం పరిశీలించింది. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు అన్ని పరిశీలించిన సిపిఎం బృందం ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు పోడు సాగు చేస్తున్న వారందరికీ పోడు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతం లో పోడు సాగుదారులను ఇబ్బందులకు గురించేస్తుందన్నారు. గత 30 సంవత్సరాలు గా గిరిజనులు, వలస గిరిజనులు ఇక్కడ నివసిస్తున్నారని, ఇక్కడ వలస గిరిజనులందరికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కరెంటు ఇచ్చి,రోడ్డు వేసింది కానీ తినే అన్నాన్ని లాకుంటుంది అని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు.అందుకు భిన్నంగా ఇక్కడ పోడు పంటల చుట్టూ అటవీ అధికారులు ట్రెంచ్ లు కొట్టి గిరిజనులను ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. అటవీ అధికారుల తొందర పాటు చర్య వల్లనే గిరిజనులు భయందోళనకు గురి అయి పోరు బాట పట్టరన్నారు. ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న ఈ భూములకు సర్వే కూడా పూర్తి అయిందని.పట్టాలు ఇంకా అందలేదన్నారు. పోడు పట్టాలు ఇవ్వాల్సింది పోయి గిరిజనులను ఇక్కడినుండి తరిమి వేయడానికి కుట్రలు పన్నుతున్నరన్నారు. దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే అటవీ అధికారులు గిరిజనులను బెదిరించడం మానుకోవాలన్నారు.సర్వే చేసిన పోడు భూముల చుట్టూ ట్రెంచ్ కొట్టడాన్ని వెంటనే అపి వేయాలన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు వచ్చేవరకు గిరిజనులకు అండగా సిపిఎం పార్టీ నిలబడుతుంది అన్నారు. శాసనసభ్యులు, మంత్రులు ఈ ప్రాంత గిరిజన పోడుదారుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అటవీ అధికారులు రెచ్చ గొట్టే చర్యలు చేపడితే ఈ సమీప ప్రాంతాలలోని గిరిజన గ్రామాలన్నింటిని కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన సంఘం, సీపీయం నాయకులు నాయకులు కారం పుల్లయ్య,గద్దల శ్రీనివాస్, రేపాకుల శ్రీనివాస్, మడివి రమేష్, సంభాశివరావు, కోడిశాల రాములు, బొల్లం రాజు, పాయం నర్సింహ రావు, సంభాషవరావు, అశోక్ రెడ్డి, దండి రాములు, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 03:*



శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా అశ్వాపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వర్ణ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక విప్లవ ధృవతార,సనాతన సామాజిక వ్యవస్థలపై రుగ్మతలపై మహిళ్ళలదరినీ చైతన్యపరిచి హక్కులు సాదించి,యావత్ మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత అయినా సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో

## పూలె జయంతి వేడుకలు

**జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి**

**పూలె జయంతి వేడుకలు**

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, జనవరి 03:*



అశ్వాపురం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలె జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కళాశాలలో గల మహిళా అధ్యాపకులు ఉషారాణి, అరుణ మరియు నాగిని లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషుబాబు సావిత్రిబాయి పూలె చిత్రపటానికి నివాళులు అర్పించి తదనంతరం సావిత్రిబాయి పూలె యొక్క కృషిని స్త్రీవిద్యా బలోపేతానికి ఆమె చేసిన పోరాటాన్ని మరియు స్ఫూర్తిదాయకమైన ఘట్టాలని విద్యార్థులకు సవివరంగా తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినిలు సావిత్రిబాయి పూలె ని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

*అశ్వాపురం రూరల్, జనవరి 03, ప్రభాతవార్త.*



మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..,... మొండికుంట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండాబత్తుల ఉపేందర్, తోట నాగయ్య, మా రోజు కృష్ణమాచారి, రావిడి శంభిరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, కోసూరు రాములు, ముస్కు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఎఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

*అశ్వాపురం రూరల్ జనవరి 03, ప్రభాతవార్త.*




ఇటీవల భద్రాచలం నూతన ఎ ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ కుమార్ సింగ్, ఐపిఎస్ ను శుక్రవారం భద్రాచలంలోని ఆయన కార్యాలయంలో శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వర రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



__ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :__

దేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలె 194వ జయంతిని శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో లైబ్రరీన్ కులం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలలలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలో స్త్రీ పట్ల విక్షత చూపిస్తున్న క్రమంలో వారి అభివృద్ధి కోసం పాటుపడిన ఘనత సావిత్రి బాయి పూలె దేనన్నారు. మహిళలకు విద్య అవసరమని విద్యతోనే వారికి సమాజంలో ప్రత్యే గుర్తింపు వస్తుందని గుర్తించి దాదాపుగా 52 పాఠశాలలు స్థాపించారని తెలిపారు. నిరక్షయరాసులైన సావిత్రిని విద్యావంతురాలుగా మార్చిన జ్యోతిరావు పూలే అమెకు మొదటి గురువుగా మారాడన్నారు. నేటి తరం నాయకులు సామాజిక సేవా సంఘాలకు నిర్వహకులు జ్యోతిరావు పూలే, సావిత్రి బాయ్ పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా అణగారిన మహిళలకు అక్షయజ్ఞానం అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అదేవిదంగా ఆ మహినీరాలు జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సీనియర్ అధ్యాపకులు నీరజ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విలియం ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయం



__ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త__

మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయురాలని, పూలే దంపతల దార్శనికతకు ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య తెలిపారు. శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు చరిత్ర, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డా. బి. శ్రీదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. వై. చిన్నప్పయ్య సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి భారత సామాజిక వ్యవస్థలో కొనసాగుతున్న అసమానతలను దాటి అక్షర జ్ఞాన జ్యోతి వెలిగించిన జ్యోతిరావు పూలే ఆలోచన, ఆశయాలు, నిస్వార్థ సేవా తత్పరత దార్శనికతకు సావిత్రిబాయి పూలే ప్రతిబింబంగా మారిన క్రమమైతే, వారికి ప్రతిరూపంగా నేటి ఆధునిక భారతావనిలో మహిళ ప్రగతి తార్కాణం అని చెప్పుకోవచ్చని పూలే దంపతుల నిస్వార్థ సేవ కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషిని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది కళాశాల మహిళా అధ్యాపకులు డా. బి. శ్రీదేవి, కృష్ణవేణి, బి. సరితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా. బి. శ్రీదేవి, జి. శేఖర్, పి ప్రభాకర్ రావు, డా. బి. నాగేశ్వరరావు, పి. కృష్ణవేణి, డా. ఎం. వెంకటేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు, డా. రాకేష్ శ్రీరామ, జి. శేఖర్, బి. సరిత, టి. రాజు, టి. సురేంద్ర కుమార్, ఎస్. ఈశ్వర్, డా. ఎం. రాజు, డి. వెంకటేశ్వర్లు, వై. యువ కుమార్, పి. లక్ష్మణ్ రావు, వై. సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



__కొత్తగూడెం టౌన్, జనవరి 3 - ప్రభాతవార్త:__

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ రెవిన్యూ తహ శీదార్ల సంఘం టీజీటీఏ అధ్యక్షులు కోట రవికుమార్. వివిధ మండలాల నుండి విచ్చేసిన తాసిల్దారులు. భూక్య గన్యా. తూమాటి శ్రీనివాసరావు. అశోక్ కుమార్ తదితరులు. అదేవిధంగా టీజీఆర్ఎస్ఏ అధ్యక్షులు బాదావత్ భద్రు. జనరల్ సెక్రెటరీ గుండి రాజులు. అసోసియేట్ ప్రెసిడెంట్స్. బానోత్ లక్ష్మణ్ నాయక్. మై పతి రాజేశ్వరరావు. వైస్ ప్రెసిడెంట్స్. కల్లూరి వెంకటేశ్వరరావు. బర్ల నాగేశ్వరరావు. కోట.నరేష్ బాబు పాల్గొని గౌరవ కలెక్టర్ గారి చే కేక్ కట్ చేయించి పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాఇటు ఏవోలకు కూడా పుష్ప గుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినాము.

## ఆరోగ్యానికి ఆయుర్వేదం ఎంతో అవసరం



__ఇల్లందు టౌన్, ప్రభాతవార్త :__

ఆయుర్వేదంతో ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని ఐఎంసి ప్రతినిధి గుర్రం రాజేష్ స్పష్టం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఐఎంసి సంస్థ ద్వారా సుమారుగా 150 రోగాలతో బాధపడుతున్న వారికి ఉపయోగపడే ఆయుర్వేద వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మనం నిత్యం ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు వినియోగించే ప్రతి ఒక్క వస్తువు పూర్తిగా కెమికల్స్ తో కలుషితమైందని, వాటిని వినియోగించడం వల్ల అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐఎంసి ప్రొడక్ట్స్ ను వాడి, ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం ఆరోగ్య సమస్యలపై ప్రదర్శనలు చేశారు. న్తి కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కాకటి భార్గవ్, శివ, రాంచందర్, ఐయంసి సభ్యులు కళ్లెపల్లి రవి, సరికొండ. ప్రసాద్, మాటేటి. మధు, అబ్బురి డానియల్, తాడూరి శేఖర్, బత్తుల రాధాకృష్ణ, గౌరీశెట్టి విజ్ఞాన్, చాంద్ పాషా, కిరణ్ కుమార్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## పూలే దంపతులు చూపిన తెగువ స్ఫూర్తిదాయకం

__టేకులపల్లి, ప్రభాతవార్త:__

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్ బేతంపూడి, జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి, బోడు, జిహెచ్ఎస్ టేకులపల్లి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సులోచన రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల ఆవరణంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే దంపతులు చేసిన పోరాటం,చూపిన తెగువ స్ఫూర్తిదాయకం అని అన్నారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ జయంతిగా నిర్వహించాలన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## మహిళా టీచర్స్ కు సన్మానం



__టేకులపల్లి, జనవరి 3 - ప్రభాతవార్త:__

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, త్యాగశీలి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్‌జీఎఫ్)ఆధ్వర్యంలో నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానాలు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పొగాకు లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జడ్.పి.హెచ్.ఎస్ బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లి స్కూల్ హెచ్ఎం జ్యోతిరాణి, సన్మానం పొందిన టీచర్స్ సత్యవతి, వరలక్ష్మి, యమున, మాలతి, సీతాదేవి, జర్పుల పద్మ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ లకు సన్మానాలు పొందారు.

## మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలి



__రుద్రంపూర్, జనవరి 3 - ప్రభాతవార్త:__

పీవీకే 5 ఇంక్లైన్ నందు ఇటీవల విధుల్లో చేరిన మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. సింగరేణి నిర్వహించిన ఎక్సటర్నల్ రిక్రూట్మెంట్ లో సెలెక్ట్ అయిన మహిళా అండర్ మేనేజర్ ట్రైనీలు, జె ఎం ఈ టీ ట్రైనీలు, ఈ అండ్‌ఎం ఎం సూపర్ వైజర్లు, టెక్నీషియన్స్ సుమారు 15మంది మహిళా ఉద్యోగులు పీవీకే 5మైన్ నందు విధుల్లో చేరినారు. వారికీ అన్ని సౌకర్యాలతో కూడిన రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ కు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్, ఐ ఎన్ టీ యు సి తరపున వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. దీనిపై స్పందించిన మేనేజర్ త్వరలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిస్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరి సైమన్, చిలక రాజయ్య, కనకారావు, సాయి ప్రసాద్, వల్లాల సాంబమూర్తి, బాలు, బోరింగ్ శంకర్ , శంకర్, సంపత్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగేశ్వరావు, హరియా, భూక్య శ్రీరామ్, సందీప్, అరుణ్, కొమ్ము సాంబయ్య, శ్రీకాంత్, రాంబాబు, పాల్గొన్నారు




# రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):* పాదచారులు, వాహన దారులు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మనోహర్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్‌టిఏ యూనిట్ కార్యాలయం నందు రోడ్డుభద్రతపై వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీ నుండి 31 తేదీ వరకూ రోడ్డు భద్రత మాసోత్స వాలు నిర్వహించనున్నామని



తెలిపారు. ఇందులో భాగంగా రోడ్డుభద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నామని పేర్కొన్నారు. కావున ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని సూచించారు. అదే విధంగా ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకువెళ్ళకూడదని నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

*అశ్వారావుపేట రూరల్, జనవరి 03 (ప్రభాతవార్త):*



బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి మహిళ విద్య అభివృద్ధికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక నాయకులు ఫకీరయ్య, యుఎస్ ప్రకాషరావు, అంకోలు శ్రీనివాసరావు, మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు, కైలా శ్రీరాములు, తాడేపల్లి రవి, దేవరకొండ త్రినాద్, కట్ట శ్రీనివాసరావు, చిక్కం గోపాలకృష్ణ, పసుపులేటి రామస్వామి, ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలశెట్టి అప్పారావు, కొల్లు రమేష్ నాయుడు, తోట దుర్గారావు, వాసా ఏసుబాబు, లక్కినేని నరేంద్రబాబు, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలేకి ఘన నివాళి

*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):* మొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రాబాయి పూలే 194వ జయంతి నేపథ్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు లింగిశెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ దేశానికే గర్వకారణంగా స్త్రీ విద్యను ప్రోత్సహించిన వ్యక్తి జ్యోతిరావుపూలే అని అన్నారు. స్త్రీ విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్మి తన సతీమణి అయిన సావిత్రి బాయికిఇ చదువు నేర్పి మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంకి నాగ సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు వేముల ప్రతాప్, వేముల భారతి, మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, యుఎస్ ప్రకాషరావు, సూరిబాబు, బాబూరావు, కాంతారావు, వెంకటాచారి, నాగబాబు, ఈసుబాబు, వై శ్రీనివాసరావు, చింతయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## హమాలీల సమ్మెకు సిపిఎం నాయకుల మద్దతు

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):*




పలు డిమాండ్‌ల సాధనకై తెలంగాణ సివిల్ సప్లై, జీసిసి హామాలీ కార్మికుల యూనియన్ పిలుపు మేరకు హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 3వ రోజుకు చేరింది. స్థానిక జీసిసి కార్యాలయం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ హమలీ కార్మికుల డిమాండ్‌లు న్యాయమైనవని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకులను చర్చలకు పిలిపించి సమ్మె విరమింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా గతంలో జీసిసి హమాలీలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం వారికి రావలసిన ఏరియల్స్ మొత్తం వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఎం పార్టీ వారి సమ్మెకు మద్దతుగా ఉంటుందని భవిష్యత్‌లో వారి పోరాటాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు భోగ్యం సత్యం, నర్సింహారావు, రొయ్యల ప్రసాద్, వెంకటేశ్వరావు, రాజన్న, స్వామి, రొయ్యల చెన్న, రాజు, మణికంఠ, వీర్రాజు, సుబ్బారావు, రామారావు, సునావత్ పోలయ్య, శ్రీనివాసరావు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లికి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):* అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని మందలపల్లి కాంగ్రెస్ నాయకులు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జూపల్లిని కలుసుకున్న వారు శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చిర్లేని వెంకయ్య, దార రంగారావు, కనపర్తి ధర్మారావు, కందుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో 5న మెగా మెడికల్ క్యాంప్

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):* బిగ్ టివి ఆధ్వర్యంలో ఈనెల 5న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వనమా లక్ష్మణ్ సాయి సారధ్యంలో ఎల్‌విఆర్ హాస్పిటల్ సౌజన్యంతో హైస్కూల్‌లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ వైద్య శిబిరం జరుగుతుందని, శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని కావున దమ్మపేట మండలంలోని ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వ్యవసాయ కళాశాలలో సావిత్రిబాయి జయంతి వేడుక

*అశ్వారావుపేట రూరల్, జనవరి 3 (ప్రభాతవార్త):*



స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి విద్యార్థులు, బోధన సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈక్రమంలో జరిగిన సభలో మహిళ అభ్యుదయానికి , బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, స్వేచ్ఛ, సమానత్వానికి సావిత్రిబాయి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. మహిళ సాధికారతతోనే దేశాభివృద్ధి అని గురి ంచిన ఆమె 150ఏళ్ళ క్రితమే ఆ దిశగా మహిళలను నడిపిన ఘన చరిత్ర పూలేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఐవి శ్రీనివాస్‌రెడ్డి, ఎం రామ్‌ప్రసాద్, రెడ్డిప్రియ, ఝాన్సీ, ఎల్ సంపత్, లక్ష్మణ్, జయమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయన శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఎమ్మెల్సీ స్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జారె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకంపాలెంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

*దమ్మపేట, జనవరి 3 (ప్రభాతవార్త):* మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాథ్స్ డైరెక్టర్ మురళి హరిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా సావిత్రిబాయి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి మహిళ విద్యకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయినిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ ఎం శారద, వార్డెన్ నాగమణి, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్రాంతి కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

*వైరా, జనవరి03,ప్రభాతవార్త:*

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలని, సామాజిక విప్లవకారిణి అని భారతీయ సంఘ సంస్కర్త అని, రచయిత్రి, కులమతాలకు వ్యతిరేకంగా నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వీరవనిత అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీవిముక్తి సాధ్యపడుతుందని, నిమ్న వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని పేర్కొన్నారు. కుల



వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశులు, మహిళలు, సకలజనులు హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతని విశ్వసించారు. అసత్యపు అగ్రవర్ణ దురంకారపు నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని సోధించడానికి 1873లో తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి సమాజ్‌ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతువు పునర్వివాహాల కొరకు నిరంతరం శ్రమించారని వివరించారు. ప్రతి విద్యార్థి ప్రస్తుత సమాజంలో జరిగే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, ఆధునిక సమాజాన్ని నిర్మాణం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులే అధ్యాపకులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు పాటల పోటీ, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, చైతన్య, ధనమ్మ, లత, అనూష, సానియా, తిరుపతమ్మ, గౌతమి, పావని, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో పూలే జయంతి వేడుకలు

*కారేపల్లి జనవరి 3ప్రభాతవార్త*

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్ శ్రీనివాసరావు ఉపాధ్యాయ సిబ్బంది సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే గారు గొప్ప సంఘసంస్కర్త మేధావి రచయిత్రి భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు అదేవిధంగా సావిత్రిబాయి పూలే తొమ్మిదో ఏటనే జ్యోతిరావు పూలే గారితో



వివాహం జరిగింది అప్పటికి ఆమె నిరక్షరాస్యురాలు తన భర్త గారైన జ్యోతిరావు పూలే గారే తనే దగ్గర ఉండి తన గురువుగా తనకు విద్యాభ్యాసం చేశారు తను నేర్చుకున్న విద్య వృధా కావడం ఇష్టం లేని సావిత్రిభాయి పూలే తన లాగే అందరు మహిళలు చదువుకోవాలని తన భర్త గారి సహకారంతో 1948 జనవరి ఒకటో తేదీన దేశంలోనే తొలి బాలిక పాఠశాలను స్థాపించడం జరిగింది ఈ పాఠశాలకు బోధనకు వెళ్లే క్రమంలో అగ్రకులాల వాళ్లతో చాలా వేధింపులకు గురవడం జరిగిందని అవన్నీ తట్టుకొని తను బాలిక మహిళా విద్యాభ్యాసానికి అహర్నిశలు కృషి చేశారు. అలాంటి సావిత్రి భాయి పూలే గారి జీవితం మనందరికీ ఆదర్శమని వారి దంపతుల జీవితాన్ని ఆదర్శం తీసుకొని మనం కూడా కష్టపడి జీవితంలో పైకి ఎదగాలని ప్రధానోపద్యాయులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. భిక్ష, బి. వెంకటేష్, జి. సత్రాం, డి.వీరన్న సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎం. రాంబాబు, డిప్యూటీ వార్డెన్ బి. వెంకటేశ్వర్లు మహిళా ఉపాధ్యాయురాలైన డి.తార, ఉషారాణి శ్రావణ కుమారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే వేషధారి అయిన 10వ తరగతి విద్యార్థి ఏం. జస్వంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

# సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం

*కారేపల్లి, జనవరి 3 ప్రభాతవా ర్త*

సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు జాషువా లూథర్ పాల్ అన్నారు. సింగరేణి మండలం మాదారం ప్రభు యేసు మందిరం లో శుక్రవారం రాష్ట్ర ఫెలోషిప్ నాయకులు తన్నీరు మధుసూదన్ రావు ఫాస్టర్ పురుషోత్తమరావు కుసుమ పర్యవేక్షణలో ఉపవాస కూడికల సభ నిర్వహించారు ఈ సమయందు ముఖ్యఅతిథిగా పాస్టర్ జాషువా లూథర్ పాల్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సమస్త జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకులుగా నిలుస్తున్నాయన్నారు. ప్రేమ దయ కరుణతో



ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని కోరారు. దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క అంశానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం పండుగలా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధు సుధన్ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, కార్యదర్శి విలియం కేరి, పాల్ రాజ్, జాన్ ప్రకాష్, జయ రాజు, లాజరస్, గోగు సామెల్ వెంకటేశ్వరరావు కార్తీక్ కరుణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జిల్లాస్థాయి పోటీల్లో జయంత్ ప్రదర్శన

*కారేపల్లి,డిసెంబర్ 03 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించినసీఎం కప్ క్రీడా పోటీల్లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి జయంత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు రాష్ట్ర జిల్లాస్థాయిలో బహుమతిని పొందారు.కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర ఎంపీసీ విద్యార్థి జయంత్ సీఎం క్రీడా పోటీల్లో (ఉషూ,సాండా) జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ద్వితీయ బహుమతులను పొందారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ కుమారి మాట్లాడుతూ..రాష్ట్రస్థాయిలో తమ కళాశాల విద్యార్థి బహుమతులు పొందడం అభినందనీయమని అన్నారు.చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ యువత ఆదర్శంగా నిలవాలని అన్నారు.వార్షిక పరీక్షల దృష్ట్యా నిరంతరం శ్రమించి మంచి ఫలితాలను పొందాలని విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపల్ విజయ్ కుమారితో పాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం జయంత్ ను అభినందించారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## దుప్పట్లు పంపిణీ



*వైరా, జనవరి03,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైరా మాటూరుపేటకు చెందిన 20 మంది వృద్ధులకు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ బాలయ్య సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ప్రెసిడెంట్ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టై, బెల్ట్‌లు పంపిణీ:




*వైరా, జనవరి03,ప్రభాతవార్త:*

విద్యార్థుల్లో క్రమశిక్షణకు పట్టుదలకు ఏకాగ్రతకు ఐకమత్యానికి నిదర్శనంగా రూ.8వేలు విలువ చేసే టై, బెల్ట్‌లు తెలియజేస్తాయని పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. వైరా మండలంలోని గొల్లెనపాడు ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న బండారు సరిత అభ్యర్ధన మేరకు వీటిని అందజేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదలైన బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి వివిధ రకాల సహాయాన్ని అందించాలని ఉద్దేశ్యంతో పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు సహకారంతో వీటిని అందజేస్తున్నామని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గొల్లెనపాడు పాఠశాలకు సహాయం అందించిన పర్పుల్ డిఎన్‌ఏ సొసైటీ బాధ్యులు చౌడవరపు బద్రీనాథ్, కవితరాణి, మిట్టపల్లి భాస్కర్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి భాస్కర్, కట్ల సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, జి.రామకృష్ణ, ఆర్.సాంబచారి, సిహెచ్.తిరుమలయ్య, బండారు సరిత, ఊటుకూరు శైలజ, మల్లెంపాటి చంద్రశేఖర్, నరేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య విలువ తెలిపిన సావిత్రిబాయి పూలే

*కారేపల్లి, జనవరి3 ప్రభాతవార్త :*

సమాజానికి విద్య విలువ తెలిపి, ప్రతి ఒక్కరికి విద్య అందాలని లక్ష్యంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా దయానంద్ జన్మదిన వేడుకలు



*తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త*
తల్లాడ మండలంలో శుక్రవారం మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తల్లాడలో తహశీల్దార్ కార్యాలయంకు సమీపంలో రాయల రాము ఆధ్వర్యంలో భారీ కేక్ కట్



చేసిన అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించగా, నూతనకల్‌లో అడపా అనిల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో దయానంద్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, రాయల రాము, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్‌లు ఆకాంక్షించారు. నూతనకల్‌లో...
నూతనకల్‌లో అడపా అనిల్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గోవిందు శ్రీను, కొమ్మినేని ప్రభాకరరావు, వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. ప్రమాదాలను నివారిద్దాం..



*పెనుబల్లి, జనవరి 03, ప్రభాతవార్త*
ట్రాఫిక్ రూల్స్ పాటించి, ప్రమాదాలను నివారిద్దామని ఎంవిఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం వద్ద ఉన్న తెలంగాణ సరిహద్దు ఆర్‌టిఏ చెక్‌పోస్టులో శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించి క్షేమంగా ఇల్లు చేరాలని, మీ కోసం ఒక కుటుంబం ఎదురుచూస్తు ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు జాగ్రత్తగా ఉంటే ఎదుటి వారి ప్రాణం కూడా క్షేమంగా ఉంటుందని డ్రైవర్లకు సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో చెక్‌పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టా జన్మదిన వేడుకలు



*పెనుబల్లి, జనవరి 03, ప్రభాతవార్త*
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్‌చేసి దయానంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటి ఏర్పాటుకు గ్రామ సభ



*కల్లూరు, జనవరి 03, ప్రభాతవార్త*
కల్లూరు మున్సి పాలిటి ఏర్పాటుకు శుక్రవారం కల్లూరు గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, కార్యదర్శి నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామపంచాయితీ ప్రజలు, ప్రముఖులు, అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎక్కువ మంది ప్రజలు కల్లూరును మున్సిపాలిటి చేయాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజా దేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్, నాయకులు ఏనుగు సత్యంబాబు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శం



*తల్లాడ, జనవరి 03, ప్రభాతవార్త*
సావిత్రిబాయి పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శం అని తల్లాడ యూనివర్సల్ స్కూల్ కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్ అన్నారు. శుక్రవారం యూనివర్సల్ విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని



పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సోఫియా, యాకుబ్, మోహన్, అరుణ, మనీష, కుమారి, ద్యూస్సీ, భద్రకాళి, కృష్ణవేణి, రోహిణి, నాగేశ్వరరావు, సమత, లావణ్య, సిరి, రమ్య, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.
తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...
తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, వి. అరుణ, ఎం. రమ, ఆర్. రమాదేవి, డి. కమలాకర్‌రెడ్డి, డి. చిరంజీవి, వెంకటేశ్వర్లు, ఐ. కృష్ణార్జున్‌రావు, బి. ఇందుప్రియ, కె. మాధురి, ఎన్. నరసింహారావు, కె. పాపారావు, ఎన్. మహేష్, ఎస్‌కె. లాల్, పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ, హ్యూమన్ రైట్స్ తల్లాడ మండల అధ్యక్షురాలు కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కల్లూరులో ఘనంగా దయానంద్ జన్మదిన వేడుకలు



*కల్లూరు, జనవరి 03, ప్రభాతవార్త*
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం కల్లూరుతో పాటు మండలంలో ఆయన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరులో నాయకులు లక్కినేని కృష్ణ గృహం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి దయానంద్ నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని, ఇలా ఎన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు దయానంద్ జన్మదినం సందర్భంగా విలేకర్లకు స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లు ఏనుగు సత్యంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, నోట్ కృష్ణారెడ్డి, తోట సుబ్బారావు, పాపబత్తిని నగేష్, రాజబోయిన శ్రీనివాసరావు, లక్కినేని రమేష్, భూక్య శివకుమార్, తాళ్ళూరు రమేష్, కంభంపాటి పుల్లారావు, బైర్ల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం



*కల్లూరు, జనవరి 03, ప్రభాతవార్త*
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా కల్లూరులో గల కృష్ణా మ్యాంగో యాడ్ నుండి ప్రభుత్వాసుపత్రి వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ, పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంఈఓ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాసరావు, పాపబత్తిని నగేష్, తురాబ్ అలీ, నోట్ కృష్ణారెడ్డి, కంభంపాటి పుల్లాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, పోట్రు అర్జున్‌రావు, నల్లగట్ల పుల్లయ్య, బైర్ల కాంతారావు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే..

*కొణిజర్ల జనవరి 03 ప్రభాత వార్త:*
పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాల ద్వారా పేదలకు అండగా నిలిచింది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు సిపిఐ 100 శత ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కొణిజర్లలో సిపిఐ సీనియర్ నాయకులు బోడపోతుల లక్ష్మయ్య కొప్పురారు వెంకటేశ్వర్లు లను సన్మానించిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించి మాట్లాడుతూ గత 100 సంవత్సరాల సిపిఐ చరిత్ర స్ఫూర్తిని నేటి తరాలకు కల్పిస్తూ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు విద్యా వైద్యం కనీస సౌకర్యాలు కల్పన కోసం ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు కోసం శక్తివంతమైన పోరాటాలు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్రబాబు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్,శాఖ కార్యదర్శి స్వర్ణ,రమేష్,తోటపల్లి సీతారాములు, కొన్నినేని వెంకయ్య,బండారు పుల్లయ్య, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన



**కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జక్కేపల్లి ఎస్సీకాలనీలో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణానికి మండల నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మంత్రి కృషితో గ్రామానికి మంజూరైన రూ.15లక్షల నిధులతో అంతర్గత సీసీ రహదారులు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనులు నాణ్యతాప్రమాణాలు పాటించి గుత్తేదారు నిర్మించి గ్రామస్తుల మన్ననలు పొందాలని కోరారు. పనుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ జిల్లానాయకులు కొరవి వెంకటరతనం, చాట్ల పరశురాం, బాదావత్ రవినాయక్, గ్రామ నాయకులు నాగేశ్వరరావు, గంట కృష్ణ, గంపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..



**కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త) :**
ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి వివరాలు పొందుపర్చాలని ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని మునిగేపల్లి, లోక్యాతండా గ్రామాలలో నిర్వహిస్తున్న లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా దరఖాస్తు దారులు ఎవరైనా గ్రామాలలో నివసించకుండా వేరేచోట ఉంటే వారికి ముందస్తుగా సమాచారం అందించి వారి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు సర్వే సకాలంలో పూర్తిచేస్తే ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని, అందుకు కార్యదర్శులు బాధ్యతగా వివరాలు అందించాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి అవకతవకలు జరగకుండా సర్వే నిర్వహించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిగేపల్లిలో జరిగిన సర్వేలో కార్యదర్శి నాగమణి, లోక్యాతండాలో కార్యదర్శి భాగ్యలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుకు పరిష్కారమేది..?

**కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త) :**



ప్రజావాణి కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని స్వయానా జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా అధికారులకు ఆదేశాలిచ్చినా అవేమి తమకు పట్టనట్లు కూసుమంచి మండల అధికారులు వ్యవహరిస్తున్నారని కూసుమంచి నివాసి బీజేపీ జిల్లానాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన కూసుమంచిలో మాట్లాడుతూ కూసుమంచి మండలకేంద్రంలో గత నెల డిసెంబర్ 9న మండలకేంద్రంలో సీసీ రోడ్లనిర్మాణంలో నాణ్యత, కూసుమంచిలో డ్రైనేజీల నిర్వహణపై ఇచ్చిన ఫిర్యాదుపై అధికారులు కనీసం పట్టించుకోక పోవడం ప్రభుత్వ పనితీరుకు పరాకాష్టగా అభివర్ణించారు. ప్రజలు ఎంతో ఆశతో, తమ సమస్యలు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం దొరుకుతుందని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకుని మండలకేంద్రానికి వచ్చి ఫిర్యాదు చేసుకుంటే కనీసం ఆ సమస్య సంబంధిత శాఖ అధికారులకు పంపించి, పరిష్కారమయ్యేలా చూడాల్సిన తహసీల్దార్ పట్టించుకోకపోవడంపై మండల ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయానా మంత్రి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మండలకేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఇట్టే అర్థమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని, లేనియెడల కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

## మహిళల అభ్యున్నతే సావిత్రిబాయిపూలే ధ్యేయం



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
మహిళల అభ్యున్నతే ధ్యేయంగా సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేసారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ వెల్లడించారు. సావిత్రిబాయిపూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపలి లోని పిఎస్సార్ సెంటర్ నందు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటంకు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గట్టిగుండ్ల విజయ్, గొలుసు పవన్, సోమనబోయిన సాయినవీన్, కడియాల నవరేష్, కనమర్లపూడి అయ్యప్ప, జెర్రిపోతుల బాబి, మందడపు పృధ్వీ, తోట ధనుష్, పల్లపు రంగ, యడవల్లి అనీల్, రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని నేషనల్ హైవే పిడి దివ్య వెల్లడించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పైనంపల్లి టోల్‌ప్లాజా వద్ద నేషనల్ హైవే అథార్టీ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జండాను నేషనల్ హైవే పిడి దివ్య ఎగురవేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిభందనలు తప్పక పాటించాలని చెప్పారు. రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథార్టీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎంఇవో



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
2025 సంవత్సరంకు సంభందించి పిఆర్‌టియు టిఎస్ క్యాలెండర్, డైరీని శుక్రవారం నేలకొండపల్లి నందు స్దానిక ఎంఇవో బి.చలపతిరావు, పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.రత్నకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పలువురు మహిళా ఉపాధ్యాయులకు వారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ఆర్.శ్రీనివాసరావు, జయరాజు, జే.హరిత, మండల కమిటి అధ్యక్షుడు బోయిన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టి.సురేష్, జాన్సీరాణి, వెంకటేశ్వరరావు, రామారావు, బొమ్మ శ్రీనివాసరావు, మీరా, ప్రసాద్, లక్ష్మీ, సౌజన్య, శారద, భవాని, సత్యనారాయణ, రమేష్, నరేందర్, హరి శ్రీనివాస్, రెహన, బాబూరావు, కే.వెంకటేశ్వర్లు, అప్పారావు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేడు ప్రజలకు అందుబాటులో మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**



ఈ నెల 4వ తేదీ ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయం నందు స్దానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లిలో స్దానిక విలేకరులతో ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఈ సందర్బంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందచేయనున్నారని ఆయన చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కల్సి వినతిపత్రాలను అందచేసు కోవచ్చునని ఆయన చెప్పారు.

## ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని విద్యార్ధులు పెంపొందించుకోవాలి



**నేలకొండపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:**
ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానాన్ని విద్యార్ధులు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని, ఇందుకు ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా విద్యార్ధులకు విద్యాభోదన చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు టిఇఓఇసి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ భాషా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో ఒలంపియాడ్ విభాగంలో ప్రధమ బహుమతిని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ది మహేష్, ద్వితీయ బహుమతిని స్దానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్‌కు చెందిన విద్యార్దిని ఎం.రక్షిత గెలుపొందారు. అలాగే, ఉపాన్యాస పోటీలలో ప్రధమ బహుమతిని పైనంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్దిని త్రిష, ద్వితీయ బహుమతిని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ది సిహెచ్ మహేష్ గెలుపొందారు. విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, న్యాయ నిర్ణేతలుగా అప్పలనర్సింహపురం హెడ్మాస్టర్ కే.వెంకటప్పయ్య, ఉపాధ్యాయులు టి.బాబూరావు, కల్పవల్లి, మండల ఎల్టా కన్వీనర్ వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.జయరాజు, లక్ష్మీనర్సింహరావు, తాళ్ళూరి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలింపియాడ్, వక్తృత్వ పోటీలలో

### చేగొమ్మ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా..

**కూసుమంచి, జనవరి 3 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలస్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలలో చేగొమ్మ పాఠశాల విద్యార్థులు తమ సత్తాచాటారని ఎంఈవో ఆర్ వీరస్వామి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఉన్నతపాఠశాలలో నిర్వహించిన పోటీలలో జడ్‌పీహెచ్‌ఎస్ చేగొమ్మ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలింపియాడ్ ఇంగ్లీష్ భాష నైపుణ్య రాత పరీక్షలో మండలస్థాయిలో కే స్నేహ ప్రథమస్థానం, బీ గోపి ద్వితీయస్థానం, ఉపన్యాస పోటీలలో ఎం అక్షర తృతీయస్థానంలో నిలిచారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు బీ అమృను ఎంఈవో ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

# అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకం





**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నీచర్ పంపిణీ**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03**

మణుగూరు ప్రాంత అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో మణుగూరు ఏరియాలో పరిసర, ప్రభావిత ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నీచర్ పంపిణీ చేసి మాట్లాడారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గనులను ఏర్పాటుచేసి 50సంవత్సరాలు పూర్తిచేసుకోవడం సంతోషదాయకమని సింగరేణి రాకముందు గతంలో ఇక్కడ కొన్ని కుటుంబాలు మాత్రమే నివాసముండేవని, సరైన రహదారులు కూడా లేవని, మట్టిరోడ్లు, పెద్దపెద్ద గుంతలు ఉండేవని ఇప్పుడు మణుగూరు ఒక పెద్ద పట్టణంగా మారిందని ఇందుకు ప్రధాన కారణం సింగరేణి సంస్థ అని ఆయన అన్నారు. సింగరేణి ఎక్కడ ఉంటే ఆ ప్రాంత పరిసరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. పినపాక నియోజకవర్గంలో బొగ్గుగనులతో పాటు హెవీవాటర్‌ప్లాంటు, ఐటీసీ పేపర్‌బోర్డు వంటి ప్రముఖ పరిశ్రమలు ఉన్నాయన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా కుర్చీలు, బెంచీలు, బీరువాలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధుల ద్వారా దశాబ్దకాలం నుంచి సుమారు రూ.16కోట్ల వ్యయంతో మణుగూరు, పరిసర గ్రామాల అభివృద్ధికి ఖర్చుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణం రాజు, సీఎంవోఏఐ బ్రాంచి ప్రెసిడెంట్ కళ్యాణ్‌రావు, ఏఎస్‌వో వెంకటరామారావు, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, ఈఈ(సివిల్) ప్రవీణ్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిషేధిత చైనామాంజా అమ్మితే కఠిన చర్యలు

**- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03 :**



నిషేధిత చైనామాంజా ఎవరైనా విక్రయించినా, వినియోగించినా కఠినచర్యలు తీసుకుంటామని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చైనామాంజా వినియోగాన్ని రాష్ట్రప్రభుత్వం పూర్తిగా నిషేధించిందన్నారు. మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలో ఎవరైనా అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని, ఈ మాంజా విక్రయాలపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చైనామాంజా కారణంగా పక్షులు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ప్రమాదాల భారినపడే అవకాశం ఉందని అన్నారు. ఈ మాంజా అత్యంత ప్రమాదకరమైనదని, నేషనల్‌గ్రీన్‌ట్రిబ్యూనల్ చైనామాంజాను నిషేదించిందన్నారు. మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలో ఎవరైనా అమ్మితే వారిపై చట్టపరమైన కేసులు నమోదుచేసి జైలుకు పంపుతామని ఆయన తెలిపారు.

## మహనీయురాలు సావిత్రీబాయిపూలే

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03**



మహాత్మాజ్యోతీబాపూలే సతీమణి బాలికల విద్యకోసం విశేషకృషిచేసిన సావిత్రీబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిందని, మహనీయురాలు సావిత్రీబాయిపూలే అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రీబాయిపూలే జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తొలుత భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీజ**

**అమ్మ ఆదర్శ పాఠశాల పనుల బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలి**

**పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలి**

**అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం, జనవరి 03, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, నరేగ, పిఎం శ్రీ, హాస్టల్ లో సదుపాయాలు, తదితర వాటిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం శ్రీ పథకం క్రింద ఎంపికైన పాఠశాలల్లో నిర్దేశించిన అభివృద్ధి పనులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ పాఠశాలల్లో లైట్లను గ్రీన్ పాఠశాల కాన్సెప్ట్ ప్రకారం పూర్తి స్థాయిలో ఎల్.ఈ.డీ. గా మార్చాలని, దీనికి సంబంధించి అవసరమైన బల్బులు, లైట్ల వివరాలను తెలంగాణ రెడ్కోతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు కోసం గ్రౌండ్ లెవెలింగ్, ఫెన్సింగ్ పనులు చేపట్టాలని, అవసరమైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో వాటర్ హార్వెస్టింగ్ చర్యల క్రింద ఇంకుడు గుంతల తవ్వకం కోసం ప్రతిపాదనలు తయారు చేసుకోవాలని, గ్రామ పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నరేగా ద్వారా ఈ పనులు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు వెలుగు మట్ల అర్బన్ పార్క్, సమీపంలో గల అటవీ ప్రాంతాల్లో పిక్నిక్ వంటివి ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణంపై అవగాహన కల్పించేలా చూడాలని అన్నారు. పి.ఎం శ్రీ క్రింద ప్రీ ప్రైమరీ గ్రాంటు క్రింద వచ్చే నిధులతో సమీపంలో గల అంగన్వాడి కేంద్రాల రెన్నోవేషన్ పనులు చేపట్టాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి స్థితిగతులు, బిల్లుల చెల్లింపుపై అదనపు కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం అందుబాటు లో ఉన్న నిధుల నుంచి పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధన కోసం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్, ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటర్ పరీక్షలు ముగిసిన తర్వాత ఎంసెట్, జేఈఈ, నీట్ వంటి పోటి పరీక్షలకు శిక్షణ అందించేందుకు 150 మంది విద్యార్థులు, ప్రతి సబ్జెక్టుకు 4 జూనియర్ లెక్చరర్ల చొప్పున ఎంపిక చేసి వివరాలు అందించాలని సూచించారు. హాస్టల్స్ లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు చర్యలు చేపట్టాలని, డార్మెంటరీలో పిల్లల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పిల్లలకు డైనింగ్ ఏర్పాట్లు, హాస్టల్స్ పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా, వంట గది పరిసరాలు సంపూర్ణ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను పారిశుధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యత అంశంలో రాజీ పడడానికి వీలు లేదని, ఒక సారి వినియోగించిన నూనె మరొకసారి వాడ వద్దని అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని, పిల్లలు విద్యలో ఎక్కడ వెనుక పడవద్దని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్టర్ ను మార్చాలని అన్నారు. గురుకులాల నిర్వహణకు సంబంధించి ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటి కప్పుడు మండల స్థాయిలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన

**అశ్వారావుపేట రూరల్, జనవరి 3 ప్రభాతవార్త:**



స్థానిక వ్యవసాయ కళాశాల నాల్గొవ సంవత్సర విద్యార్థులు శుక్రవారం క్షేత్ర సందర్శనలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో సాగు అవుతున్న మిరప, హైబ్రిడ్ వరి, మినుము పంటల సాగు విధానాలను పరిశీలించి భవిష్యత్‌లో పంటలను రైతులలో సాగు చేయించడానికి కావలసిన పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. అదే విధంగా మిరప రకాలు, వరి హైబ్రిడ్ సాగు విధానాన్ని క్షేత్ర పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి సుధాకర్ రావు, ఎఓ లావణ్య, విస్తరణ అధికారి అఫ్రీద్, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్, కళాశాల అధ్యాపకులు నాగ అంజలి, శిరీష, మధు సూధన్ రెడ్డి, శ్రావణ్, పావని తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్‌గా డా.సుదర్శన్



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం గోదావరి వంతెన సమీప గల శ్రీఅభయాంజనేయస్వామి వారి చైర్మన్‌గా డా.జీ.వీ.వీ.సుదర్శన్ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన కార్యవర్గ సభ్యులతో కూడిన ప్రమాణ స్వీకారాన్ని శనివారం ఉదయం చేయనున్నారు. భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల జయభారతి ఆసుపత్రిని నెలకొల్పి మన్యం వాసులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న ప్రముఖ ఆరోధపెడిక్ సర్జన్ డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు ప్రతి ఒక్కరికి సుపరిచితులు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రతి యేడు తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో రాపత్తు సేవను సైతం నిర్వహిస్తు తన ఆధ్యాత్మికతను, రామభక్తిని చాటుకుంటూ వస్తున్నారు.అటువంటి వ్యక్తికి శ్రీఅభయాంజనేయస్వామి వారి చైర్మన్‌గా వరించడం సమంజసమేనని పలువురు వక్తలు కొనియాడారు. వైద్యరంగంలో తన మార్క్‌ను చూపిస్తూ మచ్చలేని వైద్యుడిగా కీర్తి పొందినట్లుగానే దేవాలయ చైర్మన్‌గా చక్కని సేవలందిస్తారని, దేవాలయ పురోగతికి మరింత పాటుపడతారని పలువురు ఆ కాంక్షిస్తున్నారు. డా.జీ.వీ.వీ.సుదర్శన్‌కు దక్కిన సముచిత స్థానం పట్ల భద్రాచలం పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం కప్ క్రీడల్లో భద్రాద్రి క్రీడాకారుల ప్రతిభ

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిఎం కప్ రాష్ట్ర అథ్లెటిక్ ఛాంపియన్షిప్ హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగాయి. ఈ క్రీడల్లో భద్రాచలం పట్టణానికి చెందిన క్రీడాకారిణి ఎస్.కె.అమ్రిన్ జావలిన్ త్రోలో జూనియర్ విభాగంలో 40.72 మీటర్లు విసిరి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. అదేవిధంగా మరో క్రీడాకారిణి మడకం శ్రీవిద్య దొర హడిల్ విభాగంలో బంగారు పథకాన్ని సాధించడం జరిగింది. లాంగ్ జంప్ లో కూడా బ్రాంజ్ మెడల్ ని సాధించడం జరిగింది.సబ్ జూనియర్ మీట్‌కు సంబంధించి బి.పృద్వీక జావలిన్ విభాగంలో 26.20మీటర్లు విసిరి బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.యోగేంద్ర రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లాకు చాంపియన్షిప్ తెచ్చినటువంటి క్రీడ విజేతలను అభినందించారు. అదేవిధంగా కోచ్‌లుగిరి ప్రసాద్, నాగేంద్రలను అభినందించారు.

# స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులు సంఘసంస్కర్త స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయిపూలే జన్మదినం పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గగ్గురీ బాలకృష్ణ మాట్లాడుతూ ... సావిత్రిబాయి పూలే మహోన్నత వ్యక్తి అని ఆ రోజుల్లోనే బాల్య వివాహాలను నిర్మూలించి, స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన మహనీయురాలు అని, ఆమె యావత్తు భారతదేశం గుర్తుంచుకోవలసి వ్యక్తి అని తెలుపుతూ.. ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడిగ నరసింహారావు, గాంధీ, మల్లికార్జున ప్రసాద్, మధుసూదన్ రావు, లింగమూర్తి, వెంకట నరసయ్య, చంద్రలేఖ, ప్రమోద్ రాజ్యలక్ష్మి, గంగరాజు, శాంతకుమారి, బ్రహ్మం శ్రీనివాస్, నికిత రాజు, వెంకటరమణ, విజయ్ కుమారి, శ్రీదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎఫ్ విద్య సంస్థలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భారత ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్‌బాబులు మాట్లాడుతూ .. సావిత్రిబాయి పూలే చిన్నవయసులోనే వివాహం చేసుకొని భర్త ప్రోత్సాహంతో విద్యను అభ్యసించారని అన్నారు. తాను చదువుకున్న విద్యను అందరికీ అందాలన్నలక్ష్యంతో సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి బాలికలకు మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించాలని గుర్తు చేశారు. ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వివక్షత గురి కాకుండా నిలబడేలాగా ప్రోత్సహించారని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహించడం గర్వకారణమని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు విద్యారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయిని క్షత్రియ నాగమణిని శాలువతో సత్కరించి అభినందించారు. 30 ఏళ్లుగా లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థలో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కో.డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పంటపొలాలను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు

చర్ల, ప్రభాతవార్త :

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల 4వ సంవత్సరం విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా శుక్రవారం దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో సాగు అవుతున్న మిరప, హైబ్రిడ్ వరి మరియు మినుము పంటల సాగు విధానాలను పరిశీలించి భవిష్యత్తులో పంటలను రైతులలో సాగు చేయించడానికి కావలసిన పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యారులు మిరప రకాలు, వరి హైబ్రిడ్ సాగు విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుదాకర్ రావు, మండల వ్యసాయాధికారి లావణ్య, విస్తరణ అధికారి అఫ్రిద్, అశ్వారావుపేట కళాశాల అసోషియట్ డీన్ హేమంత్ కుమార్, కళాశాల అధ్యపకులు డా. నాగ అంజలి,డా.శిరీష,డా.మధు సుధన్ రెడి.డా. శ్రావణ్,డా. పావని, పాల్గొన్నారు.



# జిసిసి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి

**–రిటైర్డ్ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వర్లు**


భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

గత రెండు రోజులుగా జిసిసి సివిల్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మెను శుక్రవారం అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి కార్మికులు తమ లోడింగ్ అన్లోడింగ్ రేట్ల సాధన కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదని తక్షణమే ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి గతంలో చేసిన ఒప్పందం ప్రకారం రేట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలకులు మారిన కార్మికుల బతుకులు మారడం లేదని సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని అన్నారు. జిసిసి హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతోందని వారు చేసే పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వామి అవుతామని ఆయన పేర్కొన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఐలయ్య, ఎస్ రాజబాబు, కేఎస్ఎల్వీ ప్రసాద్, ఐ వి సత్యనారాయణ, బి రాజు, చుక్కా రాంబాబు, మురళీకృష్ణ సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి, ఎస్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం సమ్మె లో భాగంగా దీక్షలో ప్రసాద్ లోకేష్, ముత్తయ్య, రామారావు, పాండు, మోహన్ శ్రీను, తదితరులు కూర్చున్నారు.



# రామయ్య సేవలో భద్రాచలం నూతన ఏఎస్పీ విక్రాంత్‌సింగ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోలీసు ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్‌కుమార్ సింగ్ శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా వేదమంత్రాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఏఎస్పీ వెంట పట్టణ సీఐ వై.సంజీవరావు ఉన్నారు.



# గురుకులాల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

2025–26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ బాల, బాలికలకు ఇంగ్లీష్ మీడియంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం తన చాంబర్లో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ సంబంధించిన ఫ్లెక్సీ, కరపత్రాలు ఆర్‌సిఓ గురుకులం నాగార్జున రావు,ప్రిన్సిపాల్ సమక్షంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి నిష్ణాతులైన బాల బాలికలను మెరిట్ ప్రకారంతతీసుకోవడం జరుగుతుందని, ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్స్ ప్రవేశాల కొరకు, ఎస్ఓఈలో 8వ తరగతి ప్రవేశం కొరకు విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తుని హెచ్‌టీటీపీఎస్:/టీజీసీఈటీ.సీజీజీ.జీవోవి.ఇన్ ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలని ఆయన అన్నారు. దరఖాస్తుదారులు కులం సర్టిఫికెట్ నెంబరు, ఆదాయం సర్టిఫికెట్ నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ డే సర్టిఫికెట్, ఫోటో తప్పనిసరిగా జత చేసి ఆన్లైన్లో సమర్పించాలని, సర్టిఫికెట్ల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సర్టిఫికెట్స్ సత్వర జారీ కోసం జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దరఖాస్తులు సమర్పించాల్సిన చివరి తేదీ 01 ఫిబ్రవరి 25 వరకు ఆన్లైన్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ హేమలత, ఫ్యాకల్టీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో లిథియం మైనింగ్‌లోకి సింగరేణి!!

- రాజస్థాన్ లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు
- వచ్చే ఏడాది కల్లా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి
- భారత్ - ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం సదస్సులో సింగరేణి సీఎండీ బలరామ్



**కొత్తగూడెం, జనవరి 3 - ప్రభాతవార్త:** 2025 బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్పాదక ఇంధన వనరుల వినియోగంపైన దృష్టి సారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్ - ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.... సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా.. మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు. రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, రాష్ట్రంలోని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టులు, జియో థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. బొగ్గు నుంచి అమ్మోనియం నైట్రేట్ తయారీ, బొగ్గు నుంచి మిథనాల్ తయారీ, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధనంలో లిథియం పాత్ర కీలకంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యుల సూచనలతో విదేశాల్లో లిథియం మైనింగ్‌కు సాధ్యాసాధ్యాలపైనా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణలో ఒక ప్రయోగాత్మక లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి థర్మల్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న బూడిదలో 500 పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధన రంగంలో సింగరేణిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన ప్రభుదాస్

**కామేపల్లి,జనవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలను కామేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దొడ్డిగర్ల ప్రభుదాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి దృష్టికి మండల పాస్టర్లు, క్రైస్తవ సోదరుల సమస్యలను తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాతానిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**కామేపల్లి,జనవరి 3 ప్రభాతవార్త:** కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, కవయిత్రిగా, అభ్యుదయవాధిగా ఆమె చేసిన సేవలను విద్యార్థులకు చాటిచెప్పారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ బీజే విద్యాసాగర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శాలను పుణికి పుచ్చుకొని విద్యార్థినీ, విద్యార్థులందరూ తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో కె.వినోద్ బాబు, కళాశాల ఏజీఎంవో ఎం.సతీష్, పి.వెంకటనారాయణ, జి.నరేష్, కె.రేవతిలక్ష్మి, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, డా॥ఎస్‌కె అక్బర్ పాషా, ఎండీ రషీద్, డి.భాస్కర్, ఎస్‌కె గౌసియా, యూడీసీ మీర్జాపాషా, పి.వెంకటరత్నం, వై.శి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో తక్షణమే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి...

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:** ఖమ్మంలో ప్రత్యేక ఐటీడీఏను ప్రభుత్వం సత్వరమే ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాదావత్ శ్రీను శుక్రవారం కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఖమ్మంలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని కానీ ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోగా గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన అన్నారు.

## తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:** నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 క్యాలెండర్‌లను ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీజీఎం ఫైనాన్స్, సీజీఎం, హెచ్‌ఆర్డీ, సీజీఎం ఆపరేషన్ ఇతర అధికారులను కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్‌తో పాటు కార్యదర్శి బీవీఎస్ మూర్తి, కంపెనీ ఉపాధ్యక్షులు అమీరుద్దీన్, శివరామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి, శెట్టి నాగయ్య, కోశాధికారి ఎన్వీవి ప్రసాద్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్ఎస్ రాజు, కార్యదర్శి వీర్ల మురళి, కోశాధికారి రాంనగేష్, కార్యవర్గ సభ్యులు దేరంగుల వెంకటేశ్వర్లు,రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామిరెడ్డిని కలిసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డిని తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోదండరామిరెడ్డికి గోపాల్‌రెడ్డి బొకే అందించి జన్మదినోత్సవ శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యమైన విత్తనాల ఎంపికతోనే అధిక దిగుబడులు

**కామేపల్లి, జనవరి 3 ప్రభాతవార్త:** రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చని యూఎస్ అగ్రికంపెనీ టీఎస్ ఎండి సుబ్బరాజు అన్నారు. కామేపల్లి మండలం టేకులతండాలో లకావత్ బావ్‌సింగ్ యూఎస్ అగ్రి కంపెనీకి చెందిన ఎస్‌డబ్ల్యూ 413, ఎస్‌డబ్ల్యూ 434 మిరప విత్తనం వాడటం వల్ల అధిక దిగుబడి రావడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులకు శుక్రవారం క్షేత్రప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి రైతు పంట సాగు చేసే ముందు విత్తనాల ఎంపికను అప్రమత్తంగా పరిశీలించి ఎంపిక చేసుకోవాలన్నారు. విత్తనం నాణ్యమైన విత్తనం అయితే పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు. యూఎస్ కంపెనీ విత్తనాలు వాడకం వల్ల అధిక దిగుబడితో పాటు పంట బరువు నాణ్యత ఉంటుందన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పంట తట్టుకొని రైతుకు అధిక దిగుబడిని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కొమ్మినేని నవీన్‌కుమార్, రవీందర్, డిస్ట్రిబ్యూటర్ బాలబోయిన వేలాద్రి, రైతులు భూక్యానంద, బాబూలాల్, లకావత్ సురేష్, లక్ష్మణ్, రాందాస్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.